నవతెలంగాణ
మెదక్
1
మంగళవారం | 18 మార్చి 2025 | www.navatelangana.com

గూడెం వారి వివాహ విందుకు సీఎం రేవంత్ రెడ్డి హాజరు

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి వివాహ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ క్రాంతివల్లూరు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వధూవరులను సీఎం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఐజి సత్యనారాయణ, రోహిన్ రెడ్డి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ కరాటే పోటీల్లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పటాన్‌చెరు



షైనిస్, థర్డ్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో పటాన్‌చెరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ చాటారు. ఈనెల16 న హైదరాబాద్‌లోని మేడ్చల్ సుమంగళి గార్డెన్‌లో జరిగిన జి. ఆర్. మెమోరియల్ షైనిస్, థర్డ్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో తెలంగాణలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పటాన్‌చెరు పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 8 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఆరుగురు విద్యార్థులు మంచి ప్రతిభ చాటి స్వర్ణ పతకాలు సాధించగా ఇద్దరు (2) కాంస్య పతకాలను సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను, కరాటే కోచ్ కొమురయ్యలను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమ్ శంకర్ దుబే, యాజమాన్యం అభినం దిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా మంచి ప్రతిభ చాటుతున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రాజగోపాల్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అంగన్వాడీ'ల వేతనాల పెంపుపై అసెంబ్లీలో చర్చ జరగాలి



- కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి
- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు
- కలెక్టరేట్ ఎదుట 48 గంటల ధర్నా ప్రారంభం..

నవతెలంగాణ-సంగారెడ్డి

అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడీ ఉద్యోగుల వేతనాల పెంపు చర్చ జరగాలని.. వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ఎదుట 48 గంటల ధర్నా కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జి. సాయిలు మాట్లాడుతూ.. అనేక ఏండ్లుగా అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నా రన్నారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారమందించడం, చిన్నపిల్లలకు విద్య చెప్పడం ఇలా అనేక రకాల పనులు చేస్తున్నా.. వారికి నేటికీ కనీస వేతనం లేదన్నారు. పోరాటాల సంద ర్భంగా ప్రభుత్వం హామీలకే పరిమితం అవుతుందన్నారు. 24 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం కొన్ని హామీలు ఇచ్చినా అవి అమలు కాలేదన్నారు. అధికారంలోకి వస్తే కనీస వేతనం పెంచు తామని.. పర్మినెంట్ కోసం ఆలోచిస్తామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని.. అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇప్పటిదాకా ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదన్నారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని.. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్‌కు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ పర్మినెంట్ చేయాలని కోరారు. మినీ అంగన్వాడి టీచర్ల పది నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని.. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రెండు లక్షలు, ఆయాకు లక్ష ఇవ్వాలన్నారు. పెన్షన్, వీఆర్ఏ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీఓను వెంటనే జారీ చేయాలన్నారు. ఆన్లైన్ యాప్ లన్ని రద్దుచేసి ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. ఐదు శాతం ఐఆర్ వర్తింపజేయాలన్నారు. 2017 నుండి టీఏడీఏ, ఇంక్రిమెంట్, అలవెన్సులు బకాయి ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగానే అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలన్నారు. లేని యెడల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు మైపాల్, నాగేశ్వరరావు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శశికళ, మంగా, నాయకురాలు ఏసుమని, మంజుల, విజయలక్ష్మి, ఇందిరా, జమున, సంగీత, రజిత, నాగరాణి, షేక్ అమ్మ, విజయ లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.


రాత్రి వేళలో సైతం నిరసనలోనే..

కలప దుకాణంలో షార్ట్ సర్క్యూట్

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని 14వ వార్డు రాచన్నపేట్ గురుకృప సామిల్ కలప దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగి.. అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. దాంతో సామిల్ దుకాణంలో అద్దెకు ఉంటున్న మారుతి అనే కార్పెంటర్ పల్సర్ బైక్, పలు మిషన్లు అగ్నికి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరకుని.. ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను ఆర్పేశారు. పక్కన ఉన్న వ్యాపార సముదాయాలకు మంటలు వ్యాపించకుండా అదుపు చేయడంతో ఘోర ప్రమాదం తప్పింది.కార్పెంటర్ మారుతికి సంబంధించి లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేశారు. కాగా విద్యుత్ సిబ్బంది, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్ చాకచక్యంగా వ్యవహరించడంతో భారీ అగ్ని ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు తెలిపారు.

సదాశివపేటలో రైతు సంఘం మహాసభలు

నవతెలంగాణ-సదాశివపేట



తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా మహాసభలు ఈనెల 24న సదాశివపేటలో జరపాలని నిర్ణయించినట్టు తెలంగాణ రైతు రాష్ట్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభు లింగం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్‌రెడ్డి అధ్యక్షత వహిస్తారన్నారు. ఈ మహాసభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో రైతులు, విద్యావేత్తలు, యువకులు, మహిళా రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షఫీ, అహ్మద్, తాజుద్దీన్ పాల్గొన్నారు.

చోరీకి యత్నం.. వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-మునిపల్లి

తాళం వేసిన ఉన్న ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు.మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన గఫార్ తన అన్నదమ్ములతో గత కొన్నేండ్లుగా బుదేరా చౌరస్తాలో నివాసం ఉంటూ వ్యాపారం చేసుకుంటున్నాడు. అయితే ఇబ్రహీంపూర్ గ్రామంలో తన ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తాళం వేసి ఉండగా.. అదే గ్రామానికి చెందిన గొల్ల రాములు శనివారం అర్ధరాత్రి గఫార్ ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో శబ్దం రావడంతో చుట్టు పక్కల వారు గమనించి రాములును పట్టుకొని పోలీసులకు అప్పగించారు. బాధితుడు గఫార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

జగదీష్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



దళిత స్పీకర్‌పై ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి అసభ్యకరంగా ప్రవర్తించాడని.. ఆయనపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జహీరాబాద్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ.. దళితుడైన శాసనసభాపతిని అగౌరవపరచడం సిగ్గు చేటన్నారు. గతంలో ఇలాంటి సంస్కృతి లేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐ ఎస్ టి యు సి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు అస్మానాయకులు ఖాజా మియా, గౌస్ భాయ్, ఇనాయత్, జయరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.15 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-పట్‌పల్లి

మండల కేంద్రంలోని వెంకటఖాజా ఆశ్రమ ఆవరణలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ. 15 లక్షలతో సీసీరోడ్డును స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి సోమవారం ప్రారంభించారు. ఒక్కొక్క బిట్టు 120 మీటర్లు కాగా దానికి రూ.5లక్షలతో.. మూడు బిట్టులకు రూ.15 లక్షల నిధులను కేటాయించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ జోషి, ఉమ్మడి రేగోడు మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, లయన్స్ క్లబ్ డిసి మెంబర్ పెద్దన్న, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్, మైనార్టీ నాయకుడు కుతుబ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని కప్పాడ్ గ్రామం వద్ద ఆదివారం రాత్రి రోడ్డుపై వాకింగ్‌కు వెళ్తున్న ఓ వ్యక్తిని బైక్ ఢీకొట్టడంతో మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 8.30 గంటలకు పట్లోళ్ల రాచన్న, పల్లె ప్రేమ్ కుమార్, ఎండి ముజీబ్ లు కప్పాడ్ గ్రామం నుంచి సంగీతం గ్రామం వైపు రోడ్డుపై వాకింగ్‌కు వెళ్లి వస్తున్నారు. ఈ క్రమంలో సింగీతం గ్రామం నుంచి బైక్‌పై అజాగ్రత్తగా వచ్చి వెనక నుంచి రాచన్నను ఢీకొట్టాడు. దాంతో తల వెనుక భాగంలో బలమైన గాయాలవ్వడంతో స్థానికులు జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించారు. మృతుని భార్య పట్లోళ్ల స్రవంతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖాజిపల్లిలో అక్రమ నిర్మాణం కూల్చివేత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఖాజిపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 181 ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ ఇంటిని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాశ్ నారాయణ జేసీబీ సాయంతో సోమవారం కూల్చివేత జరిపించారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని జయప్రకాశ్ నారాయణ హెచ్చరించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ కూల్చివేత చేపట్టారు.

మెటల్‌కుంటలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని మెటల్‌కుంట ఎస్సీ కాలనీల్లో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీసీ రోడ్లతోనే గ్రామ పంచా యతీలు అభివృద్ధి జరుగుతాయన్నారు. గ్రామ ప్రజలు సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మాణిక్ రెడ్డి, నరేందర్, బసవరాజ్, యువ నాయకులు శ్రీకాంత్, సాల్మన్, డేవిడ్, ప్రశాంత్, మాజీ వార్డ్ మెంబర్లు తదితరులున్నారు.

స్కూలు యూనిఫాం టైలరింగ్ పై శిక్షణ

నవతెలంగాణ- ఝరాసంగం



మండల కేంద్రంలోని ఐకెపి భవనంలో రాయికోడ్, న్యాల్కల్, ఝరా సంగం మండలలకు చెందిన సభ్యులకు హబ్ స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థిని విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులను అందించేందుకు ఇప్పటి నుండే స్టిచింగ్ నిర్వహించారు. ప్రతీ మండలం నుంచి ఆరుగురు సభ్యులకు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం టిక్యా నాయక్, అధ్యక్షురాలు తుల్జమ్మ, మహిళా సభ్యులు తదితరులు ఉన్నారు.

నీరు వదలకపోతే గేట్లు బద్దలు కొడతాం

- మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- పంటలు ఎండిపోతున్నా కనికరించని ప్రభుత్వమంటూ మండిపాటు
- సింగూరు జలాలు విడుదల చేయాలని డిమాండ్

నవతెలంగాణ-పుల్కల్



యాసంగి సీజన్ వరి పొలాలకు సింగూరు జలాలు విడుదల చేయకపోతే గేట్లు బద్దలు కొడతామని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని ఉమ్లా నాయక్, హనుమ నాయక్ గిరిజన తాండాల్లో సాగవుతున్న వరి, జొన్న పంటలను సోమవారం బీఆర్ఎస్ నియోజకవర్గ అగ్రనేత పట్ల జైపాల్‌రెడ్డితో కలిసి పరిశీలిం చారు. సింగూరు ఎడమ కాలువ ఆధునీకరణ పేరుతో ఖరీఫ్, యాసం గి సీజన్లను క్రాఫ్ హాలిడేగా ప్రకటించి రైతుల నోట్లో మట్టి కొట్టారని ఆరోపించారు. గ్రామాల్లో ఎలాంటి దండోరా వేయకుండా అధికారులు ఇష్టానుసారంగా క్రాఫ్ హాలిడే ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ఏదో విధంగా నెట్టుకొచ్చిన రైతులు.. యాసంగి సీజన్లో తిప్పలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి యాసంగి సీజన్ వరి పంట సాగు చేస్తున్న గిరిజన రైతులకు.. పొట్ట దశలో ఉన్న వరి, జొన్న పంటలు కళ్లెదుట ఎండిపోతున్నప్పటికీ ప్రభుత్వం కనికరించకపోవడం విడ్డూ రంగా ఉందన్నారు. ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో 22 టీఎంసీలకు పైగా నీటి నిల్వలున్నాయని.. క్రాఫ్ హాలిడే పేరుతో సాగుకు జలాలను విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు ముందస్తుగా చెరువులు, కుంటలు నింపి అనంతరం క్రాఫ్ హాలిడే ప్రకటయించాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రస్తుతానికి ఎడమ కాలువ ద్వారా సింగూరు జలాలను విడుదల చేస్తే పంటలన్నీ కాపాడుకుంటారన్నారు. మరమ్మతు పేరుతో జలాలను విడుదల చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. వారం రోజుల్లో సింగూరు జలాలను విడుదల చేయకపోతే మాజీ మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో రైతులను వెంటబెట్టుకొని సింగూరు ప్రాజెక్టును ముట్టడించి గేట్లను తెరుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల విజయకుమార్, నాయకులు ఎర్రల్లో పోచయ్య, తొంగే ఆనంద, దేవి సింగ్ తదితరులు ఉన్నారు.

గీతం పరిశోధక విద్యార్థి ఎన్.శ్రీనివాస్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని గణిత విభాగం పరిశోధక విద్యార్థి ఎన్.శ్రీనివాస్ డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'బీజ గణిత విధానంలో వైబ్రేషనల్ హామిల్టోనియన్ ఉపయోగించి పాలిటామిక్ అణువుల వైబ్రేషనల్ ఫ్రీక్వెన్సీలను అధ్యయనం' చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ స్కూల్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.విజయశేఖర్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాస్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రం, అనువర్తిత గణితం, మాలిక్యులర్ స్పెక్ట్రోస్కో పీని అనుసంధానించే ఒక వినూత్న అధ్యయనాన్ని నిర్వహించారు. ఆయన పరిశోధన వైబ్రేషనల్ హామిల్టోనియన్ లను మోడల్ చేయడానికి సమరూప-అడాప్టెడ్ వన్-డైమన్షనల్ లై బీజగణిత చట్రాన్ని ఉపయోగిస్తుంది. డైక్లోరిన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, ఆక్సిజన్ డైఫ్లోరైడ్, సిలేన్, నాఫ్తలీన్ వంటి పాలిటామిక్ అణువులలో ప్రాథమిక, అధిక ఓవర్ టోన్ పౌనఃపున్యాల ఖచ్చితమైన గణనలను అనుమతిస్తుంది. అంతే కాక, పర్యావరణ పర్యవేక్షణ, వాతావరణ రసాయన శాస్త్రం, పదార్థ శాస్త్రం, ఔషధాలలో విస్తృత ప్రభావాన్ని చూపుతుంది. పరమాణు కంపనాల అవగాహనను అభివృద్ధి చేయడం ద్వారా, ఆయన పరిశోధన స్థిరమైన సాంకేతికతలు, రసాయన విశ్లేషణలలో అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది. డాక్టర్ శ్రీనివాస్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్, గణిత శాస్త్ర విభాగాపతి డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించారు.

'మంజీరా' మరో మూసీ నది కాకుండా చూడాలి

- నక్కవాగు కాలుష్య జలాల నుంచి మంజీరాను కాపాడాలి
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్
- మంజీరా నది కలుషిత నీటితో ఉన్న బాటిళ్లతో కలెక్టరేట్ ఎదుట ఏటిగడ్డ లింగంపల్లి గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-సంగారెడ్డి



'మంజీరా'ను మరో మూసినది కాకుండా చూడాలని.. నక్కవాగు కాలుష్య జలాల నుంచి మంజీరా నదిని కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద ఏటిగడ్డ లింగంపల్లి గ్రామస్తులు మంజీరా నది కలుషిత జలాలతో నిండిన బాటిళ్లతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. గతంలో మంజీరా నది జలాలు ఎంతో స్వచ్ఛందగా రుచికరంగా ఉండేవన్నారు. మంజీరా నది పరివాహ ప్రజలు నిత్య వసరంగా స్నానాలు, వంటలకు, తాగేందుకు కూడా వాడుకునే వాళ్ళ న్నారు. ప్రస్తుతం మనుషులు వాడుకోవడం పక్కన పెడితే కనీసం పశువులు సైతం తాగే పరిస్థితిలో లేవన్నారు. నక్కవాగు కాలుష్య జలాలు మంజీరా నదిలోకి చేరడంతో ఎంతో ప్రమాదకరంగా మారిందన్నారు. పరిశ్రమల నుంచి వెదజల్లే కాలుష్య జలాలతో నక్కవాగు పూర్తిగా కలుషితమైందన్నారు. చౌటకూర్ మండలం ఏటిగడ్డ లింగంపల్లి వద్ద నక్కవాగు కాలుష్య జలాలు మంజీరా నదిలో కలవడంతో అక్కడనుండి మంజీరా నది జలాలు పూర్తిగా కలుషితమవుతున్నాయన్నారు. మంజీరా నదిపై నిర్మించిన చెక్‌డ్యాం వల్ల.. కిందకు నీళ్లు పారకుండా నిలువ ఉండడంతో గ్రామంలోకి దుర్వాసన వస్తున్నదని.. అంతేకాకుండా దోమల బెడద విపరీతంగా పెరిగిందన్నారు. గ్రౌండ్ వాటర్ సైతం కలుషితంగా మారే పరిస్థితి ఉందన్నారు. మంజీరా నదిలో నీళ్లు కనిపించనంతగా గుర్రపు డెక్క పిచ్చి మొక్కలతో నిండిపోయిందన్నారు.. దీంతో ప్రజలకు అంటువ్యాధులు విష జ్వరాలు వస్తున్నాయన్నారు. స్వచ్ఛమైన మంజీరా నది మరో మూసినది కాకుండా చూడాలన్నారు. నక్కవాగు నుండి కలుషిత జలాలను రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంజీరా నదిలో పెరిగిన గుర్రపు డెక్క పిచ్చి మొక్కలను తొలగించాలని నది పరివాహక గ్రామాల ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిగడ్డ లింగంపల్లి గ్రామస్తులు శ్రీహరి రమేష్ మల్లేష్ శ్రీకాంత్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌కు వెళ్తున్న రైతులు అరెస్ట్

నవతెలంగాణ-కొండాపూర్, సంగారెడ్డి





ట్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఛలో హైదరాబాద్‌కు వెళ్తున్న రైతులను పోలీస్‌లు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతులను అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ఖండించారు. ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు న్యాయం అడిగితే తనతో పాటు 12 మందిని అక్రమంగా అరెస్ట్ చేసి సంగారెడ్డి, కొండాపూర్ స్టేషన్‌లకు తరలించటం అన్యాయమన్నారు. ట్రిపుల్ ఆర్ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. రైతులకు చట్ట ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐ(ఎం) కొండాపూర్ మండలం కార్యదర్శి కే.రాజయ్య, ట్రిపుల్ ఆర్ నిర్వాసిత నాయకులు మాజీ సర్పంచ్ మల్లేష్, నాయకులు రమేష్ మహేష్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్

- సొత్తు స్వాధీనం..
- ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి దొంగతనం..
- వివరాలు వెల్లడించిన సీఐ అనిల్ కుమార్

నవతెలంగాణ- జోగిపేట



గత నెల 7న అందోల్ మండల పరిధిలోని ఎర్రారం గ్రామానికి చెందిన శేషారెడ్డి కుటుంబం తమ ఇంటికి తాళం వేసి వెళ్ళారు. 14వ తేదీన వచ్చి చూడగా దొంగతనం జరిగి ఉండడంతో.. 15న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసి, సొత్తు స్వాధీన పరుచుకున్నట్లు జోగిపేట సీఐ అనిల్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శేషారెడ్డి ఇంటికి తాళం వేసి ఉండడాన్ని బాయికాడి శ్రీశైలం గమనించి దొంగతనానికి పాల్పడ్డాడు. రూ. 3.40 లక్షల విలువ గల సొత్తు ఎత్తుకెళ్లాడు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు జరిపి.. నిందితుడిని పట్టుకున్నారు. విచారణలో నేరం ఒప్పుకోవడంతో అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్కు పంపుతున్నట్టు సీఐ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి బంగారు లాంగ్ చైన్, మువ్వల హారము, బంగారు నెక్లెస్, బంగారు చైన్, బంగారు చిన్న చైన్, 6. బంగారు చెంప సరాలు మొత్తంగా 12 తులాల బంగారు వస్తువులు, అలాగే రోల్డ్ గోల్డ్ పూసల హారం, రోల్డ్ గోల్డ్ నల్లపూసల దండ, రోల్డ్ గోల్డ్ రెండు కమ్మల జతలు, రోల్డ్ గోల్డ్ చిన్న కమ్మల జత మొత్తంగా 8 తులాల రోల్డ్ గోల్డ్ వస్తువులు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. రూ.1.60 లక్షల నగదు బెట్టింగ్, జల్సాలకు ఖర్చు చేసినట్టు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. కాగా ఈ కేసులో ఏఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుళ్లు సంజీవ్, అరవింద్, నర్సింహ గౌడ్, సురేష్ లు నేరస్తుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించారన్నారు.

టమాట సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని రంజోల్‌లో ఇన్ఫర్మేషన్ కార్నర్ ద్వారా స్థాగర్డ్ పద్ధతిలో టమాట సాగు విధానం అనే అంశంపై కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ముఖ్యంగా టమాటా సాగు చేసే రైతులు.. మార్కెట్‌లో ధరల్లేక పొలాల్లోనే పంటను వదిలేస్తున్నారన్నారు. అందుకే ఈ స్థాగర్డ్ టమాటా సాగు విధానం అనే అంశంపై అవగాహన కల్పించాలని.. తాము ఈ అంశాన్ని ఎంపిక చేసి రైతులకు అవగాహన కల్పించామన్నారు. పొలాన్ని నాలుగు భాగాలుగా చేసుకుని మొదటి భాగంలో టమాటా నారు నాటిన 15 రోజులకు రెండో భాగం లో టమాటా నారు నాటుకోవాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల మార్కెట్‌లోకి పంట దిగుబడులు ఒకేసారి రాక మంచి ధర పలికే అవకాశం ఉంటుందన్నారు. ఒక భాగంలో నాటిన టమాటాకి ధర రాకపోయినా.. తర్వాత నాటిన టమాటాకి ధర పలికే అవకాశం ఉందన్నారు. రైతులందరూ వ్యూహాత్మక సాగు విధానాలు పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, విద్యార్థులు వర్ష, మానస, యామిని, రైతులు సంజీవ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రామ కృష్ణ, అంజన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు తాగునీరు

నవతెలంగాణ-గుమ్మడిదల



అడ్వాంట సీడ్స్ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు రూ.3లక్షల విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్‌ని, అలాగే 320 మంది విద్యార్థులకు రూ.4 లక్షల విలువ గల స్కూల్ బ్యాగ్, టిఫిన్ బాక్స్, పరీక్ష ప్యాడ్‌లతో కూడిన స్టేషనరీ కిట్స్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా అడ్వాంట సీడ్స్ కంపెనీ ప్రతినిధులు సతీష్ హెగ్డే, మధుసూదన్ రెడ్డి, శివ నారాయణ త్రిపాఠి, చైతన్య కుమార్ కమ్మి, పరమేశ్వర్, రేనిత ప్రతినిధులు మాట్లాడుతూ.. తాము ప్రభుత్వ పాఠశాలలోనే చదివామని.. పేద విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలకు తాము సేవచేయడం గొప్ప అనుభూతి ఇస్తున్నదన్నారు. అనంతరం ప్రధానో పాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ.. అడ్వాంట కంపని తమ పాఠశాల విద్యార్థులకు ఇచ్చిన సదుపాయాల్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధిస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు పాఠశాలకు అందించాలని కంపనీ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, రమేష్, లక్ష్మణ చారి, ఈశ్వర్, సుజాత, సువర్చల, చిత్ర,రజని, విజేత, జ్యోతి,తదితర ఉపాధ్యాయ బృందం, నాగరాజు నవీన్, లతో కూడిన దాదాపు 20 మంది అడ్వాంట కంపెనీ ఉద్యోగ బృందం, అమ్మ

పాత బకాయిలు చెల్లిస్తేనే కొత్త సర్వేలు చేస్తాం

నవతెలంగాణ-కల్హేర్



ఆశా కార్యకర్తలకు లెప్రసీ మరియు పల్స్‌పోలియో పాత బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లెప్రసీ పాత బకాయిలు చెల్లించాలని మండల కేంద్రమైన నిజాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) వైద్యాధికారి తరణికి సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు గత మూడేండ్లుగా లెప్రసీ పాత బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వెంటనే పెండింగ్ డబ్బులు చెల్లించాలని.. అవి చెల్లిస్తేనే కొత్త సర్వేలు చేస్తామన్నారు. గత మూడేండ్ల నుండి లెప్రాసి మరియు పాల్స్ పోలియో డబ్బులు పెండింగ్లో ఉన్నాయన్నారు. అలాగే వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. అధికారంలోకి వస్తే రూ.18000కు జీతం పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ఆశా కార్యకర్తలు మరణిస్తే మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇవ్వాలని.. ఫిక్సడ్ వేతనంపై అసెంబ్లీ సమావేశంలో చర్చించాలన్నారు. లేనియెడల సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాల బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జమున భాయ్, ప్రేమలత, రుక్మిణి, జ్యోతి, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-జోగిపేట

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షులు పి. జయపాల్ రెడ్డి అన్నారు. డాకూర్ బైపాస్ రోడ్డు వద్ద తాలేల్మ రాజేందర్ జ్ఞాపకార్థం సోదరుడు అరవింద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్సానిపల్లి పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, డాకూర్ మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఏ. శంకరయ్య, మాజీ ఎంపీటీసీ కలాలి రమేష్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ లు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, సంజీవయ్య సాయిలు, వీరయ్య, శివరాజ్, మల్లేశం,జార్జ్, పాపయ్య, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని ఖానాపూర్ (కె) గ్రామంలో అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి.. మేడాలమ్మ, కేతమ్మల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ వేడుకల్లో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రభు, పంచాయతీ కార్యదర్శి పవన్, నాయకులు మోహన్ సాగర్, బీరప్ప, విఠల్ గౌండ, అంజిగౌండ, నాందేవ్, పోచయ్య వెంకట్, సుధాకర్, బాపల్లి పరివార్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలను చైతన్య పరచాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆన్ లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. సోమవారం రాత్రి పటాన్‌చెరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది బ్యారెక్ పరిశుభ్రతను, తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డను పరిశీలించారు. యువత ఆన్ లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ వినాయక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాచన్న మృతికి పార్టీకి తీరని లోటు



నవతెలంగాణ-జహీరాబాద్

రాచన్న పాటిల్ మృతి పార్టీకి తీరని లోటు అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం అన్నారు. ఝరా సంఘం మండలం కప్పాడ్ గ్రామ బీఆర ఎస్ అధ్యక్షులు రాచన్న పాటిల్ ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలిసి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రాచన్న మృతదేహాన్ని పరిశీలించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన అకాల మృతి చాలా బాదాకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నరోత్తం వెంట మాజీ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్, గొల్ల నారాయణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నామకరణ వేడుకలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మార్డి గ్రామానికి చెందిన కుమ్మరి కిష్టయ్య మనుమరాలీ నామకరణం తొట్టెల వేడుక కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని.. చిన్నారిని ఆశీర్వదించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జితేందర్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, జానీ పటేల్, సాయిలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్షా ప్లాడ్స్ పంపిణీ



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోతులబొగుడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్షలకు పరీక్షా ప్యాడ్‌లను మండల విద్యాధికారి గోవింద్‌రెడ్డి చేతుల సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని.. శతశాతం ఉత్తీర్ణత పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొహినుద్దీన్, డిసి మెంబర్ పెద్దన్న తదితరులున్నారు.

త్వరలో మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకం



నవతెలంగాణ-జహీరాబాద్

మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆదేశాలతో త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని మండ లాలకు, బూత్‌స్థాయిలో మహిళా కాంగ్రెస్ కమిటీల నియామకం చేపట్టనున్నట్టు నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తెలిపారు. ఇన్‌ఛార్జి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఇది వరకు ఉన్న మహిళా కాంగ్రెస్ నియోజకవర్గంలోని పదవులన్నింటినీ రద్దు చేసినట్టు తెలిపారు. కొత్తగా నియామకాలు చేపట్టనున్నట్టు చెప్పారు. కాబట్టి పార్టీ పట్ల ఆసక్తి ఉన్న మహిళలు, పార్టీలో ఇదివరకే బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా నాయకురాల్లు ఆయా మండలాల అధ్యక్షులను గానీ తనను గాని సంప్రదించాలని కోరారు.

చెక్రియల్ గ్రామంలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని చెక్రియల్ గ్రామంలో సీసీరోడ్డు పనులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నత్తి దశరథ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని బీసీ కాలనీలో సుమారు పది లక్షలతో గ్రామ సీనియర్ నాయకులు మల్లారెడ్డితో కలిసి పనులు ప్రారంభించినట్టు చెప్పారు. మంత్రిని నిధులు అడగ్గానే వెంటనే కేటాయించడం చాలా సంతో షంగా ఉందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, వసంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలనా దినోత్సవం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని కానుకుంట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్తులు పాఠ్యాంశాలు బోధిస్తున్న విధానాన్ని చూస్తుంటే.. రానున్న తరాలకు ఈ టెన్త్‌క్లాస్ విద్యార్థులు ఆదర్శంగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలునీరజ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకు మద్దతు ధరకోసం 20న రైతుల ర్యాలీ



నవతెలంగాణ-జహీరాబాద్

పాలకు మద్దతు ధర కల్పించాలని ఈనెల 20న జహీరాబాద్ నియోజకవర్గంలోని పాడి రైతులందరూ ధర్నా నిర్వహించి.. జహీరాబాద్ పట్టణంలో ర్యాలీ చేపట్టి ఆర్డిఓకు మెమోరాండాన్ని అందజేయనున్నట్టు పాడి రైతులు మహిపాల్‌రెడ్డి, విష్ణులు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని వ్యవసాయ పొలం వద్ద సోమవారం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. కెమికల్స్‌తో నిండిన ప్యాకెట్ పాలు లీటర్‌కు రూ.90కి విక్రయిస్తూ.. తమ వద్ద మాత్రం రూ.60కే లీటర్ సేకరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. డెయిరీ నిర్వాహకులు రైతులకు చెల్లిస్తున్న మద్దతు ధర రైతులకు గిట్టుబాటు కావడం లేదని.. ప్యాకెట్ పాల మాదిరిగా స్వచ్ఛమైన పాలన కూడా మంచి మద్దతు ధర చెల్లించాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ ర్యాలీ చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు శివకుమార్, మహేష్ కుమార్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారు కావాలి



నవతెలంగాణ-జోగిపేట

భవిష్యత్తులో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారు కావాలని శ్రీ సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆర్. ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం కళాశాలలో కల్చర్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా మారి దేశ సేవకి అంకితం కావాలని బోధించిన ఉపాధ్యాయులు కు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నయాబు, అశోక్, శ్రీనివాస్, రవి, గోపాల్, సమీనా, అనురాధ, జ్యోతి పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

అసెంబ్లీలో సమావేశాల్లోనే నిర్ణయం జరగాలి.. తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని.. ఇందుకు ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నిర్ణయం జరగాలని జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ఎదుట సోమవారం నిరసనలు చేపట్టారు. వెంటనే ఆశా వర్కర్ల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పటాన్‌చెరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఉప తహసీల్దార్ కార్తీక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఉపాధ్యక్షులు నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను హామీలను అమలు చేయాలన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లు అందరికీ ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేల నిర్ణయించి చెల్లించాలని డిమాండ్ చేశారు. గత అనేక ఏండుగా చేస్తున్నా ఉద్యోగ భద్రత లేదని గుర్తు చేశారు. వారందరినీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్ల అందరూ ఈనెల 19న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు గీత, స్వప్న, విజయ, రాణి, అన్నపూర్ణ ఇతర ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సదాశివపేట : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ ధర్నా నిర్వహించి.. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ప్రభుత్వ.. ఉద్యోగులుగా గుర్తిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి ఊడాది గడిచిపోయిందని.. ఇప్పటికీ ఆ వేతనాలపై ప్రభుత్వం మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనం రూ.18,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యశోద, లావణ్య, స్వరూప, మాధవి, యాదమ్మ శ్రీవాణి, స్వప్న, అనసూయ, బాలామణి, మంజుల, మల్లేశ్వరి, నాగరాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవల విషయంలో అనేక పనులు చేయించుకుంటుంది తప్పా.. సమస్యలను పరిష్కారం చేయకుండా, వేతనాలు పెంచడం లేదన్నారు. తక్షణమే వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు నందమ్మ శ్యామల, కవిత తదితరులున్నారు.

జోగిపేట : జోగిపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ మాట్లాడు తూ.. ఆశా వర్కర్ల ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లిస్తామని గతంలో మాట ఇచ్చినప్పటికీ.. నేడు ప్రభుత్వం ఇవ్వకుండా మోసం చేస్తున్న దన్నారు. కాగా ఆశాలకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి.. ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బడ్జెట్ సమావేశాలలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. 2024లో సమ్మె చేసినప్పుడు గత హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు హామీతో సమ్మె విరమించారని.. ఆ హామీలు ఇప్పటివరకు నెరవేర్చడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ విష్ణు సాగర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు యశోద, సుజాత, లక్ష్మీ, అంజమ్మ సంతోష, లక్ష్మి అడివమ్మా, చంద్రకళ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి.. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ బాబురావు మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం సరికాదన్నారు. వెంటనే ఆశా వర్కర్లకు రూ.18000 ఫిక్స్‌డ్ వేతనాన్ని అమలు చేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని.. ఇస్తున్న పారితోషకాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు తుల్జమ్మ, అనిత, అమృత, అనంత తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంల ఆశా వర్కర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ డిమాండ్లు నెరవేర్చేదాక నిరసన కొనసాగిస్తామన్నారు. గత ప్రభుత్వాన్ని ఎద్దేవా చేసిన నేటి ప్రభుత్వం.. తమ డిమాండ్లను చిత్తశుద్ధితో నెరవేర్చాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగామణి, స్వప్న లక్ష్మి, కమలమ్మ నీరజ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.













తాగునీటి సమస్యల తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ప్రజావాణికి 54 దరఖాస్తులు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 54 మంది వివిధ సమస్యలపై దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లా డారు. గ్రామ స్థాయిలో చేతి పంపులు, పబ్లిక్ వాటర్ సప్లై సిస్టం, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రతీ గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిపై అధికారులు నిరంతరం పరీక్షలు నిర్వహించాలన్నారు. పంచాయితీ రాజ్ అధికారులు, మునిసిపల్ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా భూగర్భ జలాల అడుగంటి తాగునీటి సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టరేట్‌కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కలెక్టరేట్ ప్రాంగణంలో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రెయినీ కలెక్టర్ మనోజ్, డీఆర్ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పాలిటెక్నిక్ విద్యార్థులు

- కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించడం పట్ల హర్షం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు కేటాయించినందుకు విద్యార్థులు కలెక్టర్ క్రాంతి వల్లూరుని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్‌ను సంగారెడ్డి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి.జానకి దేవి ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి అభినందనలు తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో సీసీరోడ్డు నిర్మాణం, తాగునీటి సౌకర్యానికి ఆర్వోప్లాంట్ నిర్వహణ, అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు విద్యార్థులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కళాశాలలో మౌలిక వసతులు ఏర్పాటుతో మెరుగైన విద్యా వాతావరణాన్ని అందిస్తాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరమైన ప్రతీఅంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి, ఈఈ, ఈ సెక్షన్ వి.ఇందిరా ప్రియదర్శిని. జనరల్ సెక్షన్ హెచ్ఓ డి.ఎస్ ఎన్ పద్మావతి, ఈసీ సెక్షన్ ఇంచార్జ్ హెచ్ఓడి. విద్యాసాగర్, డిపార్ట్మెంట్ హాస్టల్ ఇన్చార్జి శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక



నవతెలంగాణ-జహీరాబాద్

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ గిరిధర్ రెడ్డి, డాక్టర్ సిద్ధం.ఉజ్వల్ రెడ్డి, మాజీ టీజీఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్‌లు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీలో మొగడంపల్లీ మండల మాజీ కోప్షన్ మెంబర్ హర్షద్ పటేల్ సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ నియోజకవర్గ చరిత్రలో అన్ని మతాలవారు అన్ని పండగలను కలిసిమెలిసి చేసుకోవడం సాంప్రదాయమన్నారు. ఈ సాంప్రదాయాన్ని ఎల్లవేళలా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఇంత పెద్దఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి అన్ని వర్గాల వారిని పిలిచి సన్మానించడం ఎంతో అభినందించదగ్గ విషయమ న్నారు. కాగా అతిథులను టోపీ శాలువాలతో హర్షద్ పటేల్ సన్మానించి రంజాన్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిడిసి చైర్మెన్ ముబీన్, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మెన్ భీమయ్య, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, నాగిరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అక్రమ్, ఆఫీస్ ముబీన్, మక్సుద్ తదితరులు పాల్గొన్నారు.

బేకరీలో షార్ట్ సర్క్యూట్

- సామాగ్రి మొత్తం కాలి బూడిద..



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామంలో గల తెలంగాణ ఎస్ఎం బేకరీలో సోమవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ జరిగింది. దాంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. బేకరీలోని 8 మిషన్లు, మైదా పిండి, చక్కెర, టోసులు, అతి విలువైన బేకరీకి సంబంధించిన వస్తువులు కాలి బూడిదయ్యాయి. దాంతో తీవ్ర నష్టం జరిగిందని బేకరీ యజమాని సయ్యద్ గుల్జర్ వాపోయాడు. ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. విషయం తెలిసి అగ్నిమాపక ఇంచార్జ్ ఎస్సై శ్రీనివాస్ ఫైర్ ఇంజన్ సాయంతో మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించారు. గంటల తరబడి మంటలు చెలరేగడంతో వస్తువులు కాలి బూడిదయ్యాయి. ఘటనా స్థలాన్ని హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ పరిశీలించారు. అలాగే ఆర్ఐ శ్యామ్‌రావు ఘటనా స్థలాన్ని పరిశీలించి.. నష్టం వివరాలను పంచనామా వేశారు. జిల్లా అధికారులకు నివేదిక పంపిస్తామన్నారు.

బీరప్ప స్వామి ఆలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-పుల్కల్

మండలంలోని కోడూరు గ్రామంలో వెలిసిన శ్రీ బీరప్ప స్వామిని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సోమవారం దర్శించుకున్నారు. అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ బీఆర్ఎస్ నియోజకవర్గ అగ్రనేత పట్లోళ్ల జైపాల్ రెడ్డితో కలిసి దర్శించుకోగా.. ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మఠం బిక్షపతి వేరుగా వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే బిజెపి రాష్ట్ర నాయకుడు రాజేశ్వరరావు దేశ్పాండే, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి, పోచారం రాములు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉదయం బీరప్ప కామ రాతి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించగా గొల్ల కురుమలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, బురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల విజయకుమార్, నాయకులు కనకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోధనా సిబ్బందికి శిక్షణా తరగతులు



నవతెలంగాణ-గుమ్మడిదల

పాఠశాలలోని బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, ఋతుక్రమ నిర్వహణ భాగస్వామ్య పద్ధతుల్లో పరిశుభ్రతకు సంబంధించిన శిక్షణా తరగతులను అందించేందుకు బోధనా సిబ్బందికి శిక్షణా తరగతులను బొంతపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెటిరో సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అందుకు సంబంధించి ఏర్పాటు చేసిన మెటీరియల్‌ను వారికి అందజేసి.. బోధనా పద్ధతులో శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా హెటిరో వి.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. హెటిరో సంస్థ పాఠశాలల అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తుందని, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు స్కూలు యూనిఫామ్‌లు, బ్యాగులు, పుస్తకాలను అందిస్తూ ఎంతగానో తోడ్పాటునిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరిశుభ్రత పట్ల అవగాహన తెలపడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. విచ్చేసిన బోధన సిబ్బంది శిక్షణా తరగతుల్లో పరిశుభ్రత గురించి సమగ్రంగా తెలుసుకొని, అందజేసిన మెటీరియల్ సహాయంతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హీటిరో ప్రతినిధులు ఎంఎన్‌బి రాజు, ఉమామహేశ్వర రెడ్డి, శివరామకృష్ణ, మండల విద్యాధికారి రాంబాబు, ట్రానైర్స్ మల్లీశ్వరి, లక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద దళిత రైతుల భూముల జోలికి రావొద్దు



నవతెలంగాణ-కంది

మండల కేంద్రానికి చెందిన నిరుపేద భూములను హెచ్ఎండీ పేరిట తీసుకోవడం సరికాదని.. పేద దళిత రైతుల భూముల జోలికి రావొద్దని తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల దుర్గ ప్రసాద్ అన్నారు. 656 సర్వే నెంబర్‌లోని దళిత భూములను ఇవ్వని వాళ్లను రెవెన్యూ అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఈ విషయమై తహసీల్దార్‌ని సంప్రదించగా.. సంఘం నాయకులకు పొంతన లేని సమాధానాలు చెప్పుతున్నారన్నారు. గతంలో ఇచ్చిన రైతులు కూడా తమ భూములు తమకు కావాలని మూడేండ్ల నుంచి కార్యాలయం చుట్టూ తిరిగినా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అనంతర రైతులు తమ భూములు మాకు ఇప్పించాలని కంది తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బిక్షపతి, శ్రీనివాస్, దుర్గయ్య జంగయ్య, భారతమ్మ, జయమ్మ,శ్రీశైలం, జెల్లా ప్రణయ్, రాజేందర్, రత్నయ్య తదితరులుపాల్గొన్నారు.

తండ్రి, కూతురు, కొడుకు అదృశ్యం





నవతెలంగాణ-జహీరాబాద్

పర్వతాపూర్ గ్రామానికి చెందిన గురడి గోపాల్ రెడ్డి, తన కూతురు తనుష రెడ్డి, కొడుకు గురడి సాత్విక్ రెడ్డి అదృశ్యమయ్యారు. గోపాల్‌రెడ్డి కూతరు, కొడుకుతో బయటికి వెళ్లి.. తిరిగి ఇంటికి రాలేదని గోపాల్ రెడ్డి తల్లి గురడి శోభమ్మ చిరాగ్‌పల్లి పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.

సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సదాశివపేట

స్థానిక శ్రీ పద్మనాభ డిగ్రీ కళాశాలలో సదాశివపేట పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌పై సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ అన్నారు. నేటి సాంకేతిక యుగంలో యువత తెలిసి తెలవని ఆలోచనలతో ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారన్నారు. వాటి నుంచి జాగ్రత్తగా ఉండాలని ఎస్సై కృష్ణయ్య అన్నారు.యువత బెట్టింగులకు ఆన్లైన్ గేమ్లుకు దూరంగా ఉండాలన్నారు. అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. అనంతరం పోలీస్ శాఖ వారిని కళా శాల సిబ్బంది శాలువాతో సన్మానించారు.

తునికి గ్రామంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

నవతెలంగాణ-కౌడిపల్లి



మండల పరిధిలోని తునికి గ్రామంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్, ఇంజనీరింగ్ యూనివర్సిటీ కంది, సంగారెడ్డి విద్యార్థులు ఈ ఎన్ఎస్ఎస్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజ్ఞాన జ్యోతి ప్రిన్సిపల్ డాక్టర్ దేవేందర్ రెడ్డి, కెవికె, ఎస్డి నల్కర్ హాజరయ్యారు. వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రక్తదాన శిబిరం, స్వచ్ఛభారత్, హరితహారం, ఆరోగ్య శిబిరం, రైతు సదస్సులు, కిచెన్ గార్డెన్, 17 నుంచి 23 వరకు రోజువారిగా కార్యక్రమాలు చేస్తామనితెలిపారు. ఏడు గ్రూపులుగా 60 మంది విద్యార్థులు గ్రామంలో అవగాహన కార్యక్రమంలో చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి మనోజ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం డాక్టర్ హరి, పి రమేష్, మాజీ సర్పంచ్ సాయ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ శేఖర్, మాణిక్య రెడ్డి, శంకర్, కెవికే సైంటిస్ట్ రవికుమార్ పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

మంగళవారం | 18 మార్చి 2025 | www.navatelangana.com

డంపింగ్ యార్డును రద్దు చేయాలి

- డంపింగ్ యార్డ్ విషయమై అసెంబ్లీలో లేవనెత్తిన ఎమ్మెల్యే
- స్పీకర్ కోరిన ఎమ్మెల్యే సునీత

నవతెలంగాణ-నర్సాపూర్, గుమ్మడిదల



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారానగర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్ విషయమై సోమవారం అసెంబ్లీ సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి లేవనెత్తారు. డంపింగ్ యార్డ్ ఈ ప్రాంతంలో నిర్మిస్తే నర్సాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు తీవ్రమైన పర్యావరణ కాలుష్యంతో పాటు చెరువులలో భూగర్భ జలాలు కలుషితమైతాయన్నారు. డంపింగ్ యార్డ్ పనులను వెంటనే నిలిపివేసి తక్షణమే డంపింగ్ యార్డ్ను రద్దు చేయాలని స్పీకర్ను కోరారు.

పీఎం నిధులు ప్రిన్సిపాల్ భర్త అకౌంట్లోకి..

నవతెలంగాణ-కౌడిపల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం నిధులు ప్రిన్సిపాల్ భర్త అకౌంట్ లోకి వేసుకున్న సంఘటన మండల కేంద్రంలోని కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్గా పనిచేస్తున్న పద్మజ పాఠశాల అభివృద్ధి చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం నిధులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఏడు లక్షలకు పైగా రెండు విడతల్లో మంజూరు రావడం జరిగింది. ఈ నిధులు ఫీల్డ్ విజిట్, విజిట్ స్పాట్ కు, లైబ్రరీ, సైన్స్, ఉప పరికరాలు మ్యాస్ బోధన ఉప పరికరాలు కరెంటే, స్నాక్స్, ఎల్ఈడి బల్బులు, ఫ్యాన్లు, బీరువాలు కుర్చీలు, తీసుకురావాల్సి ఉన్నది. ఎఫ్ ఏసిహెచ్ఎం ఫుల్ అథారిటీ చార్జ్ హెడ్మాస్టర్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అవేమీ పట్టించుకోకుండా డబ్బులను నేరుగా తన భర్త ఖాతాలోకి మళ్ళిచ్చినట్టు ఆరోపణలు ఉన్నాయి. తన సీనియర్ టీచర్ కలిసి పెద్ద ఎత్తున నిధులు స్వాహా చేసి నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆవిద్యార్థులను కేవలం హైదరాబాద్ టూర్ తీసుకెళ్లి చేతులు చేతులు దురుకున్నారు. విద్యాశాఖలో గత కొంతకాలంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఇంత జరిగినా అధికారులు తమకు తెలియదన్నట్లు చేతులు దులుపుకుంటన్నారు. పదో తరగతి విద్యార్థులను టూరుకు తీసుకు వెళ్లలేదని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై ఎంఈఓ బాలరాజును వివరణ కోరగా పీఎం శ్రీ నిధులు వచ్చిన మాట వాస్తవమే అయినా ఎన్ని నిధులు ఖర్చు వివరాలు ఆన్లైన్లో చేయాల్సి ఉందని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో వస్తున్న నిధులపై అధికారులు పూర్తిస్థాయి విచారణ చేయాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

వ్యాపార అభివృద్ధికి సూచనలు పాటించాలి

నవతెలంగాణ-సిద్ధిపేట



వ్యాపార అభివృద్ధికి సూచనలు, సలహాలు పాటించాలని, మార్కె టింగ పై అవగాహన కలిగి ఉండా లని ఐపీఎఫ్సీ అధిపతి, ఎంఎస్ఎం ఇలో ఫ్యాకల్టీ సభ్యురాలు స్వప్న సూచిం చారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్, శాస్త్రిత్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఐపీఎఫ్సీ మార్కెటింగ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని సెట్విన్ కేంద్రంలో ఐపీఆర్ అవగాహన కార్యక్రమాన్ని ఔత్సాహిక వ్యాపారస్తులు, స్థిరపడిన వ్యాపారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను, ప్రోత్సాహకాలను వారికి వివరించారు. వ్యాపార విజయం కోసం, ఆవిష్కరణలను రక్షించడం, ఐపీఆర్ ఉపయోగించడం ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. పథకాలపై అంతర్దృష్టితో కూడిన సెషన్ను సుదర్శన్ నిర్వహించారు. ఇన్నోవేటివ్ స్కీమ్ కింద అందుబాటులో ఉన్న వివిధ ఆర్థిక ప్రోత్సాహకాలు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, సబ్సిడీలను వివరించారు. ఇంటరాక్టివ్ చర్చలు, ప్రశ్నోత్తరాల సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ అధికారి ఆమినా భాను, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ అంగడి వేలం వాయిదా..

నవతెలంగాణ-హుస్నాబాద్రూరల్



హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అధికారులు శుక్రవార వారసంత అంగడి వేలాన్ని నిర్వహించారు. గతంలో నిర్వహించిన అంగడి వేలం రూ. కోటి 26 లక్షలు టెండర్ వేశారు. కాగా ఈ ఏడాది కాంట్రాక్టర్లు టెండర్ వేలం తగ్గించాలని డిమాండ్ చేశారు. వేలం పాటలో కాంట్రాక్టర్లు ఎవరు పాల్గొనక పోవడంతో అధికారులు అంగడివేలాన్ని వాయిదా వేశారు.

రాజకీయ పార్టీలతో ఆర్డీవో సమావేశం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలంలోని గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చంద్రకళ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి రాజకీయ ప్రజా ప్రతినిధుల సమావేశము నిర్వహించారు. సమావేశంలో ఓటరు నమోదు గురించి, మార్పులు చేర్పుల గురించి చర్చించడం జరిగింది. ఇందులో నియోజకవర్గంలోని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలు తాళలేక రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-దుబ్బాక



అనారోగ్య సమస్యలు తాళలేక జీవితం మీద విరక్తి చెందిన ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన దుద్దెడ లక్ష్మయ్య (52) వ్యవసాయం చేస్తూ భార్య పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పెద్ద ప్రేగుకు సర్జరీ చేయించుకున్నాడు. అయిననూ అనారోగ్య సమస్యలు తక్కువ కాకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

- అనారోగ్య సమస్యతో యువకుడు ఆత్మహత్యయత్నం

నవతెలంగాణ-బెజ్జంకి



చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నర్సింహులపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుసుంబ సాయి(22) గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. మధ్యాహ్న సమయంలో వారి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం యువకుడిని కుటుంబ సభ్యులు సిద్దిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని మృతుని తండ్రి కుసుంబ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు

మొబైల్ అంగన్వాడీ సెంటర్ను వెంటనే రద్దు చేయాలి

- నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయకుండా ఆపాలి
- కలెక్టరేట్ ఎదుట 48 గంటల ధర్నా ప్రారంభం

నవతెలంగాణ-మెదక్టౌన్



అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలని మొబైల్ అంగన్వాడీ సెంటర్స్ను వెంటనే రద్దు చేయాలని.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, సుప్రీంకోర్టు, గుజరాత్ హైకోర్టు ఇచ్చిన పిలుపులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 48 గంటల ధర్నా సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు అన్నపూర్ణ, నర్సమ్మ, ఎ.మల్లేశంలు మాట్లాడుతూ.. ఐసిడిఎస్ ఏర్పడి 50 ఏండ్లు గడుస్తున్నా ఐసిడిఎస్ సేవలు అనేక మన్ననలు పొందాయన్నారు. ఐసిడిఎస్ను సంస్థాగతం చేయాలని, అందులో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ను పర్మినెంట్ చేయాలని.. అనేక సంస్థలు, సుప్రీంకోర్టు, గుజరాత్ హైకోర్టు తెలియజేశాయని గుర్తు చేశారు. ఈ అంశాలను పరిశీలించి పరిష్కారం చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతను నిర్వహించడం లేదన్నారు. పైగా పేద ప్రజలతో పాటు, అంగన్వాడీలకు నష్టం కలిగించే ఐసిడిఎస్ను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాలు అనేకం ముమ్మరం చేసిందని వాపోయారు. ఎన్నికల ముందు 2023 సెప్టెంబర్లో అంగన్వాడీలు పోరాటాలు నిర్వహిస్తుంటే కాంగ్రెస్ నాయకులు అంగన్వాడీ టెంట్ల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నప్పటికీ, సమస్యలు పరిష్కరించకపోగా, ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే కుట్రలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని మండిపడ్డారు. అంగన్వాడీ వ్యతిరేక విధానాలను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూడడం అన్యాయమన్నారు. ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాలకు పోటీగా 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలతో పిఎం శ్రీ పథకం కింద ప్రీ ప్రైమరీ(ఎలిమెంటరి) కేంద్రాలను 28 జిల్లాలలో, 56 కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం, ఐసిడిఎస్లను నిర్వీర్యం చేయడంలో భాగమే న్నారు. ఈ నిర్ణయం వల్ల అంగన్వాడీలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవేవీ లేకుండా కేవలం ప్రజలకు టిహెచ్ఆర్ ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం చెప్పకనే చెబుతోందన్నారు. వాటితో పాటు, వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయాలని చూస్తుందన్నారు. ఇవన్నీ అమలు జరిగితే క్రమంగా ఐసిడిఎస్ బలహీనపడి, శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉందన్నారు. పేద ప్రజలతో పాటు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, మినీ వర్కర్స్ కు నష్టం కలిగించే ఈ నిర్ణయాలను తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకస్తుందన్నారు. పేద ప్రజలతో పాటు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు నష్టం కలిగించే ఈ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు ఈ 48 గంటల ధర్నా సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు అంగన్వాడీలు ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు సంతోష్, అంగన్వాడి నాయకురాలు రాజ్యలక్ష్మి, స్వప్న విజయ, ఇందిరా, లక్ష్మీ రాణి, కల్పన, జ్యోతి, అరుణ, నాగరాణి, అనురాధ మంగ, రజిత, యశోద, సిద్ధలక్ష్మి, సావిత్రి, లలిత, అంజి బాయి, సుజాత, పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థుల పరీక్షలకు ప్రోత్సాహం

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని దొంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతికి చెందిన 70 మంది విద్యార్థులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భవనగారి శ్రీనివాస్ పరీక్ష సామాగ్రిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలని సూచించారు. గత ఐదేండ్లుగా పదో తరగతి విద్యార్థుల పరీక్షలకు ప్రోత్సాహం అందిస్తున్న ఆయనను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం చావ రవి, ఇంచార్జ్ ఎచ్ఎం శ్రీనివాస్, కృషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మెన్ లక్ష్మీకాంతం, డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఆనంద్, రాహుల్, బిక్షపతి, నాగరాజు, మల్లేష్, సత్యనారాయణ, స్వామి, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు వంటశాల దగ్ధం

- రూ.25 వేల ఆస్తి నష్టం

నవతెలంగాణ-వెల్దుర్తి



ప్రమాదవశాత్తు వంటశాల దగ్ధమైన సంఘటన మండల పరిధి ధర్మారం గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగింది. రెవెన్యూ అధికారులు బాధితులు మరికంటి రుక్కమ్మ సాయిలు తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారి లాగే వంటావార్పు చేసుకునే పనిలో ఉండగా.. సాయంత్రం అకస్మాత్తుగా మంటలు చెలరేగి దగ్ధమైనట్లు రుక్కమ్మ తెలిపారు. మంటల్లో బట్టలు వంట సామాగ్రి ఇతర వస్తువులు సుమారు రూ.25 వేల ఆస్తి నష్టం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు. ఈ నివేదికను పై అధికారులకు పంపిస్తామని ఆర్ఐ రమేష్ యాదవ్ తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

- దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- దళిత సంఘాల నాయకుల డిమాండ్

నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని ఎల్లాపూర్లో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ విషయమై గ్రామంలోని దళితులు పోలీసులకు సమాచారం అందించగా సీఐ జాన్ రెడ్డి, ఎస్ఐ లింగం, ఎంపీడీవో మధులతలు ఎల్లాపూర్ గ్రామాన్ని సందర్శించి ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. ధ్వంసం చేసిన దుండగులను త్వరలో పట్టుకొని చర్యలు తీసుకుంటామన్నారు. దళిత సంఘాల నాయకులు ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, బీఎస్పీ నాయ కులు శాంతా కుమార్, జనార్ధన్ గౌడ్, సార రవి గౌడ్, నరసింహులు, పవన్ కుమార్, సత్యంలు ఎల్లాపూర్ గ్రామాన్ని సందర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ గ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై రాజ ద్రోహం కేసు పెట్టాలన్నారు. అంబేద్కర్ విగ్రహం కుడి చేతితో పాటు ముఖాన్ని ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చి 78 ఏండ్లు పూర్తి చేసుకున్న గ్రామాలలో అంటరానితనం, కుల వివక్ష నేటికీ జరుగుతుందని మండిపడ్డారు. కులం, మతం వర్గం ప్రాంతం తేడా లేకుండా భారతీయులంతా సమానమేనని చాటి చెప్పిన మహనీయు డు అంబేద్కర్ అన్నారు. అటువంటి వ్యక్తి విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. దుండగులను వెంటనే పట్టుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సిఐ జాన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ గ్రామస్తులు ప్రవీ ణ్, నరసింహులు, దుర్గయ్య, స్వామి, దుర్గేష్, శేఖర్, ప్రభాకర్, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేష్, నరసిం హులు, మల్లేశం, ప్రకాష్, శ్రీశైలం, సుధాకర్, సురేష్, యాద గిరి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



కేసుకు కారకుడయ్యాడని కొట్టి చంపారు

- వీడిన హత్య కేసు మిస్టరీ.. ముగ్గురు నిందితుల రిమాండ్

నవతెలంగాణ-పాపన్నపేట



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుకు కారకుడయ్యాడన్న కోపంతో ఓ వ్యక్తిని తోటి మిత్రులే కొట్టి చంపారు. ఇటీవలే ఏడుపాయల్లో వెలుగు చూసిన హత్యా కేసు మిస్టరీలో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. మెదక్ రూరల్ సీఐ జి. రాజశేఖర్ రెడ్డి, పావన్నపేట ఎస్సై సార శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పావన్నపేట మండలం రామ తీర్థం గ్రామానికి చెందిన వడ్ల నవీన్ సంగారెడ్డిలోని ఒక బ్రీవరేజ్ కంపెనీలో పని చేసే సమయంలో తొగర్పల్లికి చెందిన వినోద్ రెడ్డి, సంగారెడ్డికి చెందిన బేగరి రాములు, కుమ్మరి రమణా చారి స్నేహితులయ్యారు. గత కొంతకాలంగా స్వగ్రామంలో ఉంటున్న నవీన్ ఎఫ్జెడ్ బైక్ కొనుగోలు కోసం ఫిబ్రవరి 17న సంగారెడ్డి వెళ్ళాడు. బైక్ కొనుగోలు అనంతరం 18న బేగరి రాములు, వినోద్ రెడ్డి, కుమ్మరి రమణాచారితో కలసి మద్యం సేవించారు. తిరిగి వెళ్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న సంగారెడ్డి పోలీసులకు పట్టుబడ్డారు. దాంతో నవీన్ బతిమాలుతుండగా.. వినోద్ రెడ్డి పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. దీంతో పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కోర్టు జరిమాన, ఇతర ఖర్చులను నవీన్ భరించాడు. అప్పటి నుంచి అతడు వినోద్ రెడ్డిపై కక్షపెంచుకున్నాడు. మార్చి 8న నవీన్ తన కూతురు బర్త్ సర్టిఫికెట్ తీసుకునేందుకు సంగారెడ్డి వెళ్ళాడు. సాయంత్రం నవీన్, బేగరి రాములు, కుమ్మరి రమణాచారి సంగారెడ్డిలో మద్యం సేవిస్తుండగా, వినోద్ రెడ్డి వారికి ఫోన్ చేశాడు. అవకాశం కోసం ఎదిరిచూస్తున్న నవీన్ అతన్ని విందుకు రమ్మని పిలిచాడు. నలుగురు కలసి అక్కడ మద్యం సేవించారు. అనంతరం ముందస్తు ప్రణాళిక ప్రకారం ముగ్గురు కలసి వినోద్ రెడ్డిని తీసుకొని, ఏడుపాయల్లో దావత్ చేసుకుందామని చెప్పి తీసు కెళ్ళారు. అక్కడికి వెళ్ళాక ఏడుపాయల్లో ఒకటిన్నర ఫుల్ బాటిల్ కొనుగోలు చేసి, మునివుట్ట వద్ద మద్యం సేవించారు. అప్పటికే కోపంతో ఉన్న నవీన్ కట్టెతో వినోద్ రెడ్డిపై దాడి చేశాడు. అతనితో పాటు బేగరి రాములు, కమ్మరి రమణాచారి విచక్షణ రహితంగా కొట్టడంతో, వినోద్ రెడ్డి మరణించాడు. అనంతరం నిందితులు నవీన్ ఇంటికి వచ్చి, అక్కడ డబ్బులు తీసుకొని అజ్ఞాతంలోకి వెళ్ళారు. మృతుని సోదరుడు విష్ణు వర్ధన్ రెడ్డి ఫిర్యాదు మేరకు, పోలీసులు విచారణ ప్రారంభించారు. మార్చి 8న సంగారెడ్డిలో నలుగురు కలసి ఉన్న విషయాన్ని చూసిన కొంత మంది సాక్షులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు నిందితుల్ని పట్టుకొని రిమాండ్ తరలించారు. ఈ మేరకు ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్ పోలీసులను అభినందించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి మొగులయ్య, ముంద్రాతి రామమ్మ ఇటీవలే మరణించారు. ఈ విషయం పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త తనవంతు సాయంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని గ్రామ నాయకుల ద్వారా సోమవారం అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన పిల్లి పెద్ద గోనయ్య అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు హంసాన్పల్లి రాఘవరెడ్డి రూ.5 వేల సాయం అందజేశారు. పిల్లి గోనయ్య కుటుంబానికి దాత బండారి గంగాధర్ రూ.5 వేల అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర మురళి గౌడ్, పెద్దపులి సతీష్, గుర్రాల బాలేష్, బాసంపల్లి నర్సిములు గౌడ్, గొల్ల స్వామి, గాండ్ల ఆంజనేయులు, పిల్లి సుధాకర్, చైర్మన్ పిల్లి మధు, గుల్లయ్యగారి రాములు, తలారి హన్మంత్, తదితరులు పాల్గొన్నారు.

దంతాన్ పల్లిలో వెంకట్రాంరెడ్డి

మండలంలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన గొల్ల బాలయ్య మరణించిన విషయం తెలుసుకున్న పిఏసీఎస్ చైర్మెన్ కొంతాన్ పల్లికి చెందిన చింతల వెంకట్రాంరెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయంన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు లింగం, తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మలను దహనం చేసి పైశాచిక ఆనందమా?



నవతెలంగాణ-శివ్వంపేట

రాష్ట్రానికి ఆదర్శంగా ఉండాల్సిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇష్టరాజ్యాంగా వ్యవహరిస్తూ, నిండు అసెంబ్లీలో అసభ్యంగా మాట్లాడుతూ.. ప్రశ్నించిన పాపానికి మాజీ మంత్రి జగదీష్రెడ్డిని అసెంబ్లీ సెషన్ నుంచి అక్రమంగా సస్పెండ్ చేయడం దారుణమని జిల్లా పరిషత్ మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు పబ్బ మహేష్ గుప్త, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ మండిపడ్డారు. సోమవారం శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. అసెంబ్లీలో స్పీకర్ను జగదీష్ రెడ్డి ప్రశ్నిస్తే ఆయన్ని ఎదుర్కొలేక ఎదో అన్నాడో.. ఇంత అన్యాయమా అంటూ పాలకపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్, జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేస్తూ, ప్రెస్ మీట్ లు పెడుతూ పైశాచిక ఆనందం పొందడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలపై దృష్టి పెట్టి హామీలను అమలు చేయించి ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలే.. తప్ప పెద్ద నాయకులను తిడితే పెద్దోళ్లయి పోరని హితువు పలికారు. దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓటు అనే వజ్రాయుధంతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులు చనిపోతే ప్రభుత్వం నుంచి సాయమందించే రైతుబీమా డబ్బులు అందిచక ప్రభుత్వం నుండి ఇన్స్రెన్స్ కంపెనీకి డబ్బులు కట్టక చనిపోయిన రైతు కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్న కాంగ్రెస్ నాయకులు ఒక్క గ్రామంలోనైనా ఒక్క కొత్త పథకం ప్రారం భించారా.. ఒక తట్టేడు మట్టేత్తి పోశారా అని మండిప డ్డారు. వివక్షత చూపొద్దని స్పీకర్ చూసిస్తే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం, సీఎం బాష దుర్మార్గంగా ఉండటం సిగ్గు చేటని మండిపడ్డారు. ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనర్సయ్య, మహిపాల్ రెడ్డి, బిక్షపతి రెడ్డి, యాదగౌడ్, కుంట లక్ష్మణ్, పాండరి గౌడ్, శైలందర్ గౌడ్, శ్యామ్, పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లోనే ఆశాల వేతనం నిర్ణయించాలి

- మండల ఆశావర్కర్ల సంఘం డిమాండ్
- రూ.18లు చెల్లించాలని తహసీల్దార్కు వినతి

నవతెలంగాణ-శివ్వంపేట



ప్రతీ నిత్యం గ్రామాల్లో రాత్రింబవళ్లు వైద్యసేవలను అందిస్తున్న ఆశాలకు ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలోనే ఫిక్సిడ్ వేతనాన్ని ప్రభుత్వం నిర్ణయించాలని మండల ఆశా వర్కర్ల సంఘం (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఆశాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కమలాద్రికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల నాయకురాలు పద్మ, లక్ష్మీ స్వప్న, అనూష, భాషమ్మ, సునంద మాట్లాడుతూ.. గతంలో 15 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా ఆశలు సమ్మె చేస్తే ప్రభుత్వం స్పందించి ఫిక్సిడ్ వేతనం అందిస్తామని హామీ ఇచ్చారని, ఏఎన్సీ, పీఎన్సీ వెంటనే రద్దు చేయాలన్నారు. ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, మట్టి ఖర్చులు రూ.50 వేల చెల్లించాలన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పూనమ్ క్లాత్తో కూడినక్వాలిటీ యూనిఫామ్లు, ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్లను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న పీఆర్సీ ఏరియర్స్, లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. ఆశలతో పారితోషికం లేని పనులు చేయించొద్దని, ఆసుపత్రులలో రెస్టు రూములు ఏర్పాటు చేయుంచి అందులోకి ఇతరులకు ప్రవేశం లేకుండా ఉత్తర్వులు జారీ చేయాలని, రూ.18 వేలఫిక్సిడ్ వేతనాన్ని ప్రతి నెల ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు రేణుక, భూలక్ష్మీ, వీరమణి, కృష్ణవేణి, మంజుల, రేణుక, షాహిన్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ను ఢీకొట్టిన లారీ..

- ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయలు

నవతెలంగాణ-నార్సింగి





కంటైనర్ లారీ ట్రాక్టర్ను ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందారు. మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధి మల్లన్నగుట్ట వద్ద జరిగింది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహియుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మల్లాన్నగుట్టకు చెందిన బోసు ప్రకాష్ (18) తన కులవృత్తి వడ్డెర పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం సుమారు 6 గంటలకు తన బాబాయి బోసు అశోక్తో పాటు ఏపీ 25 ఏజే 7609 అనే నెంబర్ గల ట్రాక్టర్పై పని కోసం మండల కేంద్రానికి బయలుదేరారు. మార్గమధ్యలో జాతీయ రహదారి 44 పై ఉన్న హెచ్పీ పెట్రోల్ పంపు వద్దకు చేరుకోగానే హైదరాబాద్ నుంచి కామారెడ్డి వైపు వెళుతున్న అతివేగంగా వెళ్తున్న హెచ్ఆర్ 55ఏయు5061 అనే నెంబర్ గల లారీ వారి ట్రాక్టర్ను ఢీకొట్టింది. దాంతో ట్రాక్టర్ను నడుపుతున్న అశోక్, పక్కన కూర్చున్న ప్రకాశ్ ఎగిరి రోడ్డుపై పడ్డారు. ట్రాక్టర్ ఇంజిన్ ప్రకాష్పై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దాంతో వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గ మధ్యంలో ప్రకాష్ మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన లారీని ఇందల్వాయి టోల్ గేట్ వద్ద పట్టుకుని.. లారీ డ్రైవర్ రాజుద్దీన్ను అదుపులోకి తీసుకున్నారు. మృతుడి తండ్రి బోసు నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-పాపన్నపేట



కేజీబీవీ విద్యార్థినులకు జీవన్ ఆదర్శ సొసైటీ, నిహారిక ఫౌండేషన్ సభ్యులు సోమవారం పరీక్ష ప్యాడ్లు, శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభ్యులు నిరువమా, నాగేశ్వర్ రావు, సక్రూబాయి మాట్లాడుతు కేజీబీవీ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచు కోవాలని, చక్కగా చదివి, పదో తరగతిలో 10 జీపిఏ సాధించాలని పిలువు నిచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం 10 నెలల పాటు నాప్కిన్స్ ఇస్తామన్నారు. పాపన్నపేటలో 400 నాప్కిన్స్, 30 పరీక్ష ప్యాడ్లు, కొల్చారంలో 490 నాప్కిన్స్, 38 పరీక్ష ప్యాడ్లు ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్టీలు మమత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
మంగళవారం | 18 మార్చి 2025 | www.navatelangana.com

ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన మంత్రి

- మల్లన్న సాగర్ నుంచి కూడవెల్లి వాగులోకి నీళ్ల విడుదల
- మంత్రికి ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తొగుట

కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం అసెంబ్లీలో మంత్రిని కలిసిన కొత్త ప్రభాకర్ రెడ్డి పంట పొలాలు ఎండిపోతున్నాయని, కూడవెల్లి వాగు నీళ్ల లేక ఎండి పోయిందని వాగులోకి మల్లన్న సాగర్ జలాలు విడిచి దుబ్బాక నియోజకవర్గంలోని రైతుల పంట పొలాలు కాపాడాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి కి స్పందించిన మంత్రి వెంటనే నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశం చారు. అనంతరం మల్లన్న సాగర్ నుంచి కూడవెల్లి వాగులోకి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని ఎమ్మెల్యే తెలిపారు. తాను చేసిన విజ్ఞప్తి కి స్పం దించి నీటి విడుదల చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే దుబ్బాక నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చిన్న శంకరం పేట, రామాయంపేట కాలువలకు నీటి సరఫరా పెంచాలని మంత్రి అధికారులను ఆదేశించినట్లు వివరించారు.

అగ్ని వీర్ నియామకాలకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-సిద్ధిపేట :అగ్నిపథ్ పథకంలో భాగంగా చేపట్టనున్న అగ్నివీర్ నియామకాలకు జిల్లాలో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి(డీఐఈఓ) రవీందర్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈ నియామకాల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ఏప్రిల్ 10 వరకు కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా జనరల్, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్, ట్రేడ్ మెన్ తదితర విభాగాల్లో నియామకాలు ఉంటాయన్నారు. జనరల్ విభాగానికి 10వ తరగతి 45 శాతం మార్కులతో, టెక్నికల్‌కు ఇంటర్ ఎంపీసీ 50 శాతం మార్కులతో, క్లర్క్ విభాగానికి ఇంటర్మీడియట్ 60 శాతం మార్కులతో, ట్రేడ్ మెన్‌కు పదవ తరగతి 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. 17ఏండ్ల 6నెలల నుంచి 21 ఏండ్ల మధ్య వయస్సు ఉండి, అవివాహిత పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అని చెప్పారు. ఈ నియామక ప్రక్రియ రెండు దశల్లో ఉంటుందని, రూ.250 పరీక్ష రుసుముతో సంబంధిత అధికారిక వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, పరీక్ష జూన్ నెలలో ఉంటుందన్నారు. అర్హత ఉండి ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మీప్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిద్ధిపేట

మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రశాంత్ నగర్ నూతన కమిటీ 2025-27(మీప్) అధ్యక్షులుగా ర్యాకం మల్లేశం, ఉపాధ్యక్షులుగా దండు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రాళ్ళ బండి పద్మయ్యలు ఎన్నికయ్యారు. మల్లేశం మాట్లాడుతూ.. కార్యదర్శిగా తిక్క చంద్ర మౌళి, కోశాధికారిగా మాడుగుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా రాస రవీందర్, సమాచార ప్రతినిధిగా మాడుగుల శివరాజంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకొన్న ప్రతీ సభ్యునికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

జాతీయ కరాటేలో ఆకునూరు విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-చేర్యాల

మేడ్చల్ పట్టణంలో ఆదివారం యూనివర్సల్ 369 కరాటే ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన కరాటే పోటీల్లో చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచినట్లు కరాటే రాష్ట్ర అధ్యక్షులు సెన్సాయి డాక్టర్ ఎంఎస్ పాషా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 గోల్డ్, 6 సిల్వర్, 8 బ్రాంజ్ మెడల్స్ సాధించారని, విజేతలకు టోర్నమెంట్ ఆర్గనైజర్ గడ్డం సాయికుమార్ మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేసినట్లు తెలిపారు. పోటీల్లో దాదాపు 600 మంది క్రీడాకారులు కటా, కుమితే, వెపన్స్ అంశాల్లో పోటీ పడగా ఆకునూరు విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచి పలువురి ప్రశంసలు అందుకున్నట్లు పేర్కొన్నారు. తనను లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో ఘనంగా సన్మానించినట్లు పాషా తెలిపారు.


పీపుల్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు



నవతెలంగాణ-సిద్ధిపేట

ప్రజల సౌకర్యార్థం సిద్దిపేట పీపుల్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆసుపత్రి వైద్యులు కిషన్, మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి తెలిపారు. సోమవారం పీపుల్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రస్తుతం న్యూరో, యూరాలజీ, నెఫ్రాలజీ, కార్డియాలజీ సేవలు ఆరోగ్యశ్రీలో అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలో ఆర్తో, జనరల్ సర్జరీ ఆరోగ్యశ్రీ సేవలు కూడా అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లాంటి మహానగరాల్లో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా సౌకర్యాలు కల్పించామని, వెంటిలేటర్ సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. ఈ సదావకాశాన్ని సిద్దిపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పీహెచ్‌సీని సందర్శించిన డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హుస్నాబాద్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ ఆనంద్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి రికార్డులను, మందుల వివరాలను, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలో జరుగుతున్న మరమ్మతులపై సంబంధిత కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, పీహెచ్‌సీ సిబ్బంది, తదితరులున్నారు.

డంపు యార్డులో మంటలు



నవతెలంగాణ-గజ్వేల్


మున్సిపల్ పరిధిలోని నల్లవాగు సమీపంలో ఉన్న మున్సిపల్ డంపు యార్డు లో మంటలు లేస్తున్నాయి. గత పక్షం రోజులుగా ఇదే మాదిరిగా ఉన్నట్లు సమీప వ్యవసాయ భూములు ఉన్న రైతులు తెలుపుతున్నారు. మంటలు అదుపు కావ డంలేదని చెప్తున్నారు. దీంతో కాలుష్యం వెదజల్లుతుందని రైతులు అన్నారు. డం పింగ్ యార్డ్‌లో మంటలు అదుపు చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై పరి శీలన చేస్తామని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య నవ తెలంగాణతో చెప్పారు.

స్వాధీనం చేసుకున్న బియ్యం వేలం

నవతెలంగాణ-సిద్ధిపేట

మండలం స్థాయి గిడ్డంగుల్లో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న బియ్యం ఉన్నవి ఉన్నట్లుగా బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి తనుజ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అనుమతి పొందిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జారీ చేసిన డిస్టిలరీ యూనిట్లను నిర్వహించడానికి అనుమతి కలిగిన వారు వేలంలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. మార్చి 22, మూడున్నర గంటల్లోపు లైసెన్స్, జీఎస్టీ కాపీలను జత పరిచి జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో టెండర్ డబ్బాలో కొటెషన్ దాఖలు చేసి, బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకోసం జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన డీఎంవో



నవతెలంగాణ-సిద్ధిపేట

రంగదాంపల్లి శివారులో సిద్దిపేట మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగదు పుస్తకం, మూమెంట్ రిజిస్టర్, ఇతర రసీదు పుస్తకాలను పరిశీలించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీలో శ్రవణ్‌కు అవార్డు



నవతెలంగాణ-సిద్ధిపేట

ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నిర్వహించి న రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా అవార్డు అందుకున్నట్లు సిద్దిపేట ఈనాడు ఫోటోగ్రాఫర్ శ్రవణ్ తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందించినట్లు తెలిపారు.

తహసీల్దార్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని రెడ్యా నాయక్ తండా గ్రామంలో ఉన్న డీఎస్‌టీ ప్రభుత్వ పాఠశాలకు ఉన్న దారి సమస్యను పరిష్కరించినందుకు తహసీల్దార్ మధుసూదన్‌ను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆశా' వర్కర్ల సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో పరిష్కరించాలి









నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించి ప్రమోషన్, పీఎఫ్ ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నారాయణరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తునికి మహేష్ మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని 15 రోజులు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారని, దీంతో ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు అనేక హామీల నిచ్చింది. 2024 ఫిబ్రవరి 9న, జూలై 30న, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా చర్చల సందర్భంగా కమీషనర్ స్పందిస్తూ నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులు బస్సు జాతార కూడా నిర్వహించారు. నిరంతరం అనేక ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి ఆశ సమస్యలు ఈ బడ్జెట్ సమావేశాల్లో పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆశావర్కర్లు మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు తునికి శ్రీకాంత్, ఆశ వర్కర్స్ బిట్ల శ్రీలత,సావిత్రి, శోభ, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-దుబ్బాక

అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని, అసెంబ్లీ ఎన్నికల్లో ఆశాలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18 వేల కనీస వేతనం, ప్రమోషన్, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, మట్టి ఖర్చులు అందించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాకలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని, రూ.50 లక్షల ఇన్సూరెన్స్, మరణిస్తే మట్టి ఖర్చుల కింద రూ.50 వేలు చెల్లిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్‌లు,సెలవులు ఇస్తామని, టార్గెట్లను రద్దు చేస్తామని పలు నిర్దిష్ట హామీలను ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, 2022-23లో ఆశాలు చేసిన 'లెప్రసీ సర్వే' డబ్బులను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో సీఐటీయూ నాయకులు మహేష్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఆశాలు శ్యామల శారద, చంద్రకళ, సంతోష, వసుందర, శోభ, లత, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చించి పరిష్కరించాలని ఆశా కార్యకర్తల యూనియన్ మండల అధ్యక్షులు బాలమణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలి. అర్హతలను బట్టి పదోన్నతి కల్పించాలని అలాగే పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం శ్రమకు తగ్గ వేతనం కల్పించాలని, పని ఒత్తిడి తగ్గించాలని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఆశా వర్కర్లు షాహీన్, లక్ష్మీ, మంజుల, కౌస ల్య, రజిత, పి.లక్ష్మి, రేణుక, భాగ్య, సౌజన్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

ఆశ వర్కర్లకు నెలకు రూ.18వేలు ఫిక్సుడ్ వేతనం అందించాలని ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు బాలమని, అక్బర్పేట భూంపల్లి మండల సీఐటీయూ నాయకులు ఎల్లయ్య నర్సింలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఆశ వర్కర్లకు ట్రైనింగ్ అందించి అర్హులైన వారికి ఏఎన్ఎం పోస్టులను అందించాలన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వకుండా వారితో వెట్టిచాకి చేయించుకోవడం జరుగుతుం దని తెలిపారు. వారికి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం వారితో ప్రతి ఇంటింటి సర్వే నిర్వహిస్తూ గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పిస్తూ ఉన్నా కానీ కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం మొండివైఖరి చేయడం సరికాదన్నారు. వెంటనే బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులు కేటా యించి వారికి కనీసం వేతనం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు మాలతి, కవిత, సప్న, రజిత, పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-సిద్ధిపేటకలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణిలో మొత్తం 43 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ డీఆర్డిఓ జయదేవ్ ఆర్య వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

జిల్లా కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్రైమాసిక కాల పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ కలియ తిరిగి, గోదాంలోని లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు అన్ని వేళల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. అలాగే రెవెన్యూ అధికారులు తరుచు గోదాం పరివాహక ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.



నిర్వాసితుల కోసం నిధులు విడుదల చేయాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్



నవతెలంగాణ-గజ్వేల్

అసెంబ్లీలో మల్లన సాగర్ నిర్వాసితుల సమస్యలపై చర్చించి సీఎం నిధులు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం ముంపునకు గురైన గ్రామాల ప్రజలు గజ్వేల్‌లోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఇప్పటికీ ప్యాకేజీలు, నష్ట పరిహారాలు, ఇండ్ల ప్లాట్లు రాక ఎదురు చూస్తున్నారని, వచ్చిన వారిలో కొందరికి రిజిస్ట్రేషన్లు కాక ఎదురుచూస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతులైన రోడ్లు, బడి, గుడి నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స కేంద్రాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వీటి పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తగినన్ని నిధులు విడుదల చేసి వారిని ఆదుకునే విధంగా ప్రకటన చేయాలన్నారు.

క్యాన్సర్‌తో జాగ్రత్తగా ఉండాలి

- వికాస్ హై స్కూల్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌ల నిర్వహణ



నవతెలంగాణ-సిద్ది పేటఅర్బన్.

ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధిపట్ల తగిన జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ సర్జన్, పాఠశాల చైర్మెన్ డాక్టర్ భాస్కర్ రావు, ప్రధానోపాధ్యాయులు మధుమోహన్‌లు అన్నారు. వికాస్ హై స్కూల్‌లో సోమవారం మహిళా ఉపాధ్యాయులకు మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం పెరుగుతున్న నాగరికతలో కెమికల్ ఆహారం తీసుకోవడం ప్లాస్టిక్ వాడకం శృతి మించి పోవడం వలన ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు దారితీస్తుందన్నారు. క్యాన్సర్ కూడా ఈ మధ్యకాలంలో అనేక మందిలో బయటికి వస్తుందని ఎప్పటికప్పుడు ప్రాథమిక పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తమ పాఠశాలలో ఉచిత క్యాంపు ఏర్పాటు చేసి మహిళా సిబ్బందికి ఉపాధ్యాయులకు పరీక్షలు నిర్వహించి సూచనలు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, మహిళా ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ఏల కారుణ్య నియామకాల పత్రాలు అందించండి



నవతెలంగాణ-గజ్వేల్

వీఆర్ఏ వారసులకు జీవో నెంబర్ 81, 85 ప్రకారం వెంటనే కారుణ్య నియామక పత్రాలు ఇవ్వాలని, అలాగే రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి వీఆర్ఏ వారసుల సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మ్యాకల లక్ష్మణ్ ప్రభుత్వాన్ని చేశారు. సోమవారం గజ్వేల్ ఆర్‌డీఓ కార్యాలయం ముందు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 81, 85 ప్రకారం రాష్ట్రంలో మొత్తం 20555 వీఆర్ఏలు లు ఉండగా అందులో 16758 మందికి నియామక ఉత్తర్వులు ఇచ్చారు. కానీ మిగిలిన 3797 మంది వారసులకు నియామక పత్రాలు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని వారికి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వన్ని కోరారు. అందులో భాగంగా వీఆర్ఏల్లో అందరు నిరుపేద కుటుంబాలకు చెందినవారని, అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీలు అధిక సంఖ్యలో ఉన్నారని, దీంతో కాలయాపన చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పడికైనా ప్రజా ప్రభుత్వం వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ మండలాధ్యక్షులు, నిరుడి శ్రీనివాస్, నర్సింలు, సుందర్, వెంకటయ్య, బిక్షపతి, శ్రీనివాస్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు కేసీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో మంజూరు అయిన చెక్కులను ఆయన అందచేశారు. అందులో చాకలి విజయ రూ.15వేలు, గురుమూర్తి రూ.22500, బలమని రూ.16500, గొడుగు మోహన్ రూ,12వేలు, తోట జగదీశ్వర్ రూ.54వేలు, బోయిని కనకయ్య రూ.27వేలు, కుమ్మరి మల్లయ్య రూ.17వేలు మొత్తం కలిసి సుమారు రూ.1.64లక్షల విలువైన చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసి 420 రోజులు గడిచినఇచ్చిన హామీలను నేరవేర్చలేదన్నారు. రేపు మపు అంటూ రాజకీయ పబ్బం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్ : తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన సాగిసు న్నారని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. ఇందిరమ్మ పాలనలో నిమర్జెన్సీ వచ్చిం దని తిరిగి రేవంత్ రెడ్డి ప3రిపాలనలో మరోసారి ఎమర్జెన్సీ విధించే అవకాశం ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ యము శాంతివృతం మహాబత్ దుకాణం అంటూ దేశవ్యా ప్తంగా మాట్లాడుతుంటే తెలంగాణ ముఖ్య మంత్రి బజార్ భాషను ట్రక్చర్ లంటూ ఏక వచనంతో ప్రత్యక్ష నాయకులకు సంబోధించి మాట్లాడుతుంటే మొహబ్బత్ దుకాణం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు సున్నం వేసే పరిస్థితి లేదని ఆయన విమర్శించారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకి భూమి పూజలు

నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణాలకు ధీటుగా



పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని కాశిరెడ్డిపల్లి పల్లి కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు సింగం వెంకటేశం అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలోని సామూహిక పంక్షన్ హల్, మైసమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సదరు కాంట్రాక్టరు ,గ్రామస్థులు, తదితరులున్నారు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్‌లో



ఎన్ఆర్ఈజీఎస్ రూ.10లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం, చిన్న గుండవెల్లి గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ నాయకులు రాములు, అంజిరెడ్డి

గ్రామ శాఖ అధ్యక్షుడు పద్మారెడ్డి, మహిపాల్ రెడ్డి, బండి శివ, రమేష్, జనార్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మాధవరెడ్డి, ఎల్లారెడ్డి నరసింహారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

చిన్నకోడూరు మండలంలోని చంద్లాపూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర



కార్యదర్శి రాధాకృష్ణ శర్మ పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రకళ రవి గౌడ్, మాజీ ఎంపీటీసీలు దుర్గారెడ్డి, చంద్రమౌళి గౌడ్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగం పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

సీసీ రోడ్డు నిర్మాణానికి సహకరించిన మెదక్ ఎంపీకి కృతజ్ఞతలని మాజీ ఉప సర్పంచ్ మల్లు గారి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం గుడికందుల గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సహ కారంతో గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం



చేస్తున్నామన్నారు. ఎస్సీ కాల నీ, పెద్దమ్మ గుడి, మహంకలమ్మ గుడి వద్ద సిసి రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ సాగర్ రెడ్డి, ఉప్పరి స్వామి, బోయిని అనిల్, మహేందర్, తొయేటి ప్రవీణ్, ముదిరాజ్ సంఘం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

లద్నూర్ రిజర్వాయర్‌లోకి నీళ్లు వదలాలని రైతుల ధర్నా



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ రిజర్వాయర్‌లోకి గోదావరి నీళ్లతో నింపాలని కోరుతూ మాజీ సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్యల ఆధ్వర్యంలో లద్నూర్, ధర్మారం గ్రామాలకు చెందిన 50 మంది రైతులతో జనగామ జిల్లా నర్మెట, మండలం బొమ్మకూరు, పంప్ హౌస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లద్నూర్, రిజర్వాయర్‌ను ప్రభుత్వం గోదావరి నీళ్లతో నింపడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రిజర్వాయర్లో సాగునీరు లేకపోవడంతో రిజర్వాయర్ కింద ఉన్న సాగు భూముల్లో సాగుచేసిన పంటలు అన్ని ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొమ్మకూరు, రిజర్వాయర్ దగ్గర ఉన్న డీ4, ఏ4లకు గోదావరి నీళ్ల వదలాలని కోరినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని లద్నూర్ రిజర్వాయర్‌లోకి గోదావరి నీళ్ల వదిలి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు, నాయకులు నంద శీను, ప్రభాకర్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ- రాయపోల్

దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడిన బండారు రాజుకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశామని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం తిరుమలపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. రాజు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు అయ్యేటట్టు చూడాలన్నారు. ముఖ్యంగా దళిత జర్నలిస్టుల మీద జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పోరాడాలని, జర్నలిస్టులకు రక్షణ చట్టం తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం బండారు రాజు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన దళిత జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని అలాగే నాకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


డీసీసీబీ చైర్మన్‌ను పరామర్శించిన సొసైటీ చైర్మన్



నవతెలంగాణ-తొగుట

మెదక్ డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డిని సొసైటీ చైర్మెన్ హరికృష్ణా రెడ్డి సోమవారం పరామర్శించారు. కొండపాక మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ దేవేందర్ రెడ్డి తండ్రి చిట్టి రాంరెడ్డి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కన్‌గల్ సొసైటీ చైర్మెన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి చిట్టి దేవేందర్ రెడ్డిని పరామర్శించారు. రామ్ రెడ్డి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం ప్రకటించారు. పరామర్శించిన వారిలో సొసైటీ డైరె క్టర్ నారాయణ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ దూలం బైర గౌడ్, తదితరులు ఉన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు వీడ్కోలు పార్టీ



నవతెలంగాణ-సిద్ధిపేట

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో సీనియర్ క్యాడెట్లకు వీడ్కోలు సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్యాము మాట్లాడుతూ.. కళాశాలలో సీనియర్ క్యాడట్లు 100 శాతం సీ-సర్టిఫికెట్ ఉత్తీర్ణత సాధించారని, విద్యార్థులు దేశ భవితలో కీలకపాత్ర వహించాలని, ముఖ్యంగా నవ్య భారత నిర్మాణంలో కీలక పాత్ర వహించాలన్నారు. సమాజంలో జరుగుతున్న దుశ్చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందుకు మానసిక పరిపక్వత, సమస్యల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కేర్ టేకర్ డాక్టర్ స్వప్న, డాక్టర్ సువర్ణ దేవి, కిషోర్, హరి ప్రసాద్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్య అందిస్తుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సెక్టోరియల్ అధికారి భాస్కర్ కోరారు. ఈ సందర్భంగా మండలంలోని గాగిల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్టిఫీషియల్ ఇంటిలీజెన్స్ ద్వారా విద్యా బోధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరదరాజులు, మద్దూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ శర్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, ఉపాధ్యాయులు సరళ, అనురాధ, శిరీష, వెంకట్ రాజు, బాలరాజు, రవితేజ, చంద్రకళ, నందిని, తదితరులు పాల్గొన్నారు.

పదో వార్డులో ప్రజలకు వైరల్ టెస్ట్‌లు



నవతెలంగాణ-సిద్ధిపేట

మిషన్ 95 కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పదో వార్డులో ప్రజల ఆరోగ్యానికి సంబందించిన టీఐ సేవా సంఘం వారు వైరల్ టెస్టులు చేసినట్లు పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం తెలిపారు. ఆయన మాట్లాడు తూ.. నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆదేశాల మేరకు సిబ్బంది టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆరోగ్య సిబ్బంది రాజు, లావణ్య, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు



నవతెలంగాణ-అక్కన్నపేట

హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్కన్నపేట ఆర్ఐ యాదగిరి, అక్కన్న పేట ఎస్సై విజయభాస్కర్ దాడి చేసి సోమవారం పట్టుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే ఈ బియ్యాన్ని కొనుగోలు చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ఎవరైనా పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఆత్మ రాములు




నవతెలంగాణ-నంగునూరు,సిద్ధిపేట

సిద్దిపేట అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నంగునూరు చెందిన ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాదుల ఆత్మ రాములు నియమితులయ్యారు.



ఈ మేరకు నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్‌టీ నం.210 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 10 వ తేదీన జారీ చేసిన ఈ ఉత్తర్వులను సోమవారం కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ ఆత్మరాములుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆత్మరాములు మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.నర్సారెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షల్ని రాయండి : దుబ్బాక సీఐ



నవతెలంగాణ-దుబ్బాక

పదో తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, ఎలాంటి ఒత్తిడి, భయాందో ళనలకు గురికా వద్దని దుబ్బాకసీఐ పి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం దుబ్బాకలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన "పదో తరగతి పరీక్షల అవగాహన సదస్సు" కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఓ ప్రణాళిక ప్రకారం చదువుకోవాలన్నారు. సరైన నిద్ర, పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ స్వాతి, ఉపాధ్యాయనీలు నిషా, హైమ, నాగరాణి, నాగలక్ష్మి, చంద్రకళ, కృష్ణవేణి, పలువురు పాల్గొన్నారు.

పార్టీ లైన్ దాటం..



నవతెలంగాణతో బండారు

నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ లైను దాటం.. ఇప్పటివరకు దాటలేదు.. దాటబోము కూడా అని పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నవతెలంగాణ ఆయనతో ముచ్చటించింది. గ్రామస్థాయి నుంచి పీసీసీ స్థాయి వరకు పార్టీ లైన్ దాటడం లేదని అన్నారు. ఒక్క వ్యక్తికి మరో వ్యక్తితో మనస్పర్థలు వారి వ్యక్తిగతమని చెప్పుకొచ్చారు. అదేవిధంగా నామినేటెడ్ పదవుల విషయంలో మార్చి 30 లోపు భర్తీ కావచ్చని ఆయన చెప్పారు. నర్సారెడ్డి, శ్రీకాంత్‌లతో చర్చించి ఉమ్మడి జిల్లా మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ద్వారా జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ వద్ద నామినేటెడ్ పదవుల భర్తీ విషయాలని చర్చిస్తారని ఆయన తెలిపారు.

నమ్మి ఓట్లేస్తే..నట్టేట వంచించడమే విధానమా..?

- ప్రజాప్రతినిధులపై సీపీఐ(ఎం)నాయకుల ఆగ్రహం
- ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరంటూ ఆవేదన
- గుంతలమయమైన పోతారం రోడ్డుపై సీపీఐ(ఎం) నిరసన
- నూతన బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ డిమాండ్



నవతెలంగాణ-బెజ్జంకి

తమ సమస్యలను పరిష్కారిస్తారని, అభివృద్ధికి బాటలు వేస్తారని నమ్మి ఓట్లేస్తే, ప్రజలను నట్టేట వంచించడమే ప్రజాప్రతినిధుల విధానమన్నట్టుందని, ప్రజా సమస్యల పరిష్కారించేల కృషి చేస్తారని, గుడ్డిగా నమ్మి ఓట్లేయడమే తాము, మండల ప్రజలు చేసుకున్న శాపమని సీపీఐ(ఎం) మండల నాయకులు ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యకం చేశారు. సోమవారం మండల కేంద్రం నుంచి పోతారం గ్రామం మీదుగా జిల్లా కేంద్రానికి వాహనదారుల రాకపోకలు సాగిస్తున్న గుంతలవయమైన బీటీ రోడ్డుపై సీపీఐ(ఎం) నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భగా ఆ పార్టీ మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాటాడారు. గుంతలమయమైన పోతారం రోడ్డు వల్ల పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడి గాయాలైన గత పదేండ్లు పరిపాలన సాగించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా ఆ రోడ్డుకు కనీస మరమ్మతు పనులు చేపట్టలేదన్నారు. నేడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవచూపి నిర్మాణం చేపడుతాడని ఆశిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవచూపి గుంతలమయమైన రోడ్డును నూతన బీటీతో నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం)పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. మండల కేంద్రం నుంచి కల్లేపల్లి రోడ్డు గుంతలమయమైందని, బేగంపేట రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం వల్ల, కంకర వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసేల ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు సంఘ ఎల్లయ్య, బొమ్మిడి సాయికృష్ణ, బోనగిరి లింగం, రఫీ తదితరులు పాల్గొన్నారు

కోతకొచ్చే పంటలు ఎండుతున్నాయ్.!

-నీళ్లివ్వాలంటూ రైతుల వినతి



నవతెలంగాణ-దుబ్బాక

తమ పొలాల్లో నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్న సాగర్ అనుబంధ కాలువల్లో నుంచి పెద్ద చెరువులోకి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పలువురు రైతులు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కే.రవికుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దుబ్బాక పట్టణ రైతు కమిటీ అధ్యక్షులు చెక్కపల్లి రాజమల్లు మాట్లాడుతూ.. దుబ్బాక పట్టణ కేంద్రంలోని 1523-99 సర్వే నంబర్లలో సుమారు 1500 ఎకరాల్లో వరి పంటలు సాగు చేస్తున్నామని, బోర్లన్నీ అడుగంటిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోతకు వచ్చే దశలో ఉన్న పంటలు నీళ్ల లేక ఎండిపోతున్నాయన్నారు. కొంతమంది రైతులు వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక దుబాయ్, మస్కట్‌కు వలస వెళ్లారని, మరికొంతమంది అనారోగ్యంతో మరణించిన సందర్భాలున్నాయని గుర్తు చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే, మెదక్ ఎంపీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. రైతులు కట్కూరి రామచంద్రం, దొమ్మాట జోగయ్య, ఇస్తారిగల్ల యాదగిరి, రాములు, సారంపల్లి లింగయ్య, భద్రయ్య, ఎల్లం, యాదగిరి, రాజయ్య, బాబు, ప్రవీణ్, కాశయ్య, రాజయ్య పలువురున్నారు.

సాగునీటి కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

- చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీతో ఆందోళన విరమణ



నవతెలంగాణ-దౌల్తాబాద్

తలాపున గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నప్పటికీ తమ పంట పొలాలకు నీరు రావడంలేదని దానితో పంటలు ఎండిపోతున్నాయని మెదక్ జిల్లా చేగుంట మండలం, దౌల్తాబాద్ మండలం పలు గ్రామాలకు చెందిన రైతులు దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ చౌరస్తాలోని రామయంపేట కెనాల్ వద్ద సోమవారం రోడ్డుపై టెంట్లు వేసి బైఠాయించి సాగు నీటి కోసం పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. చేగుంట మండలం పోతన్ పల్లి, పోతంశెట్టిపల్లి, మక్కరాజుపేట, చందాయిపేట, కసాన్ పల్లి, దౌల్తాబాద్ మండలం మాచిన్ పల్లి, నర్సంపల్లి తదితర గ్రామాలకు సాగునీరు అందించి తన పంటలను కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు. అధికారులు తమ బాధలను దృష్టిలో పెట్టుకొని పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు తెలిపారు. తొగుట సీఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు. ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వెళ్లి వారి బాధలను విన్నారు. నిరంతరం సాగునీరు వచ్చే విధంగా వచ్చే సంవత్సరం జనవరి కల్లా రైతులు ఆగాల్సి ఉంటుందని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం రైతులతో కలిసి రామాయంపేట కెనాల్ కాలువను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్‌లకు అలవాటు పడొద్దు

- బెంట్టింగ్ లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు
- సీపీ. డాక్టర్ బి.అనురాధ



నవతెలంగాణ-సిద్ధిపేటఅర్బన్

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌లకి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, జిల్లాలో బెంట్టింగ్‌లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు సీపీ. డాక్టర్ బి. అనురాధ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్‌కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. కొన్ని సంద ర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలా మంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

గ్రూప్ ఉద్యోగాలు నిలిపివేయాలి

- గజ్వేల్‌లో ఎమ్మార్పీ ఎస్ దీక్ష



నవతెలంగాణ- గజ్వేల్

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలంటూ గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో నిరసన దీక్ష చేపట్టినట్టు ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు మాదిగ తెలిపారు. ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జగదేవ్పూర్ మండల అధ్యక్షులు మాసంపల్లి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్ మాదిగ, కొమ్ము నవీన్ మాదిగ, మాసపాక యాదగిరి మాదిగ, నాగరాజ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

వార్షిక పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలి

- మండల విద్యాశాఖ అధికారి గజ్జల కందరాజు



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని దౌల్తాబాద్ మండల విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రం మండల వనరుల కేంద్రంలో మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు మండలంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకరించాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలలకు విద్యార్థుల ఒరిజినల్ హాల్ టికెట్లు ప్రధానోపాధ్యాయులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి,అఫ్జల్ హుస్సేన్, ప్రధా నోపాధ్యాయులు మహమ్మద్ బాసిత్, లక్ష్మయ్య వివిధ పాఠశా లల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

భాషపై పట్టు సాధించాలి

- మాజీ సుడా చైర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

అక్షరాలు నేర్చుకుంటేనే భాషపై పట్టు సాధించగలమని సుడా మాజీ చైర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మెన్ మారెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మారెడ్డి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు డిక్షనరీలు అందించాలనే ఉద్దేశం చాలా గొప్ప విషయం అన్నారు. ప్రతి విద్యార్థి డిక్షనరీల నుంచి భాష నేర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలకు డిక్షనరీలు అందించడంలో సహకారం అందించిన ప్రముఖ సైకాలజిస్టు హిప్నో పద్మా కమలాకర్, మాజీ ఎస్ఎంసీ చైర్మెన్ మారెడ్డి మధుసూదన్ రెడ్డిని అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్యాల సత్యనారాయణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ స్వామి, శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మెన్ చల్లా విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలు పాఠశాల్లో వీడ్కోలు కార్యక్రమాలు





నవతెలంగాణ-దుబ్బాక

పదో తరగతి ఫలితాల్లో ధర్మాజీపేట పాఠశాలను జిల్లా స్థాయిలో నిలపాలని ఎంఈఓ జోగు ప్రభుదాస్ అన్నారు. సోమవారం దుబ్బాక మున్సిపల్ పరిధి ధర్మాజీపేటలోని జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం సిద్ధిపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే సామాగ్రిని అందజేశారు. హెచ్ఎం సాదత్ అలీ సహకారంతో రంజాన్ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలను బహుకరించారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి రూ.1000 లు బహుమతిగా అందిస్తానని సోషల్ టీచర్ కాల్వ శ్రీకాంత్ ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, వెంకట కృష్ణమాచారి, కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

పదో తరగతి వార్షిక పరీక్షల్లో బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలో పదోతరగతి కీలకమని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా బాగా చదివి పరీక్షలు రాసి మంచి ఫలితాలు పొంది తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి.రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ కార్యకర్త ముస్త్యాల నర్సింలు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతునికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును మృతుని కొడుకు లింగం కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నాయకులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రజల పార్టీ అని, పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కొండపాక, కుకునూరుపల్లి మండల రైతాంగంగానికి వెంటనే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ అమరేందర్, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మాజీ మెంబర్ కోల సద్గుణ, మాజీ సర్పంచులు కోల శ్రీనివాస్, మహిపాల్, తదితరులున్నారు.

వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చేర్యాల


చేర్యాల పట్టణ కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుస్క కృష్ణ తల్లి నర్సవ్వ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరితమైన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి నిమ్మ రాజిరెడ్డి మనవడు నిఖిల్ రెడ్డి, ఆయన తల్లిదండ్రులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి-అనిత కలిసి సోమవారం బాధితురాలి ఇంటికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

అంగన్వాడీ కేంద్రంలో స్వయం పరిపాలన

నవతెలంగాణ-కొండపాక : కుకునూరుపల్లి మండలం మేదినిపూర్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ ,ఆయా, సూపర్వైజర్‌గా విద్యార్థులు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఉమారాణి, సెకండ్ అంగన్వాడి టీచర్ పుష్పలత, పీఆర్పీ గౌతమి, ఏఎన్ఎం దేవలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు జి వెంకటరమణ , వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, సామాగ్రి అందజేత









నవతెలంగాణ-మిరుదొడ్డి

విద్యార్థులు బాగా చదువు చదివి ఉన్నత మార్గాన్ని ఎంచుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి చదువు చదవాలని కష్టపడి చదివిస్తున్నారని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని తెలిపారు. పరీక్షలు సమయంలో ఉదయాన్నే లేచి చదువుకోవాలని తెలిపారు. సెల్ ఫోన్లో, టీవీలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంగా చదువుకోవాలని అన్నారు. విద్యార్థులు తమ ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని గోల్ పెట్టుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉత్తమ లక్ష్యాన్ని సాధించుకోవాలని సూచించారు. ఇష్టపడి చదివితే మంచి మార్కులు సాధించుతారు. అనంతరం మీరు దొడ్డి మండల కేంద్రంలో నాగే బగు వద్ద బ్రిడ్జి నిర్మాణం త్వరలో ప్రారంభం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌కె ట్రస్ట్ వ్యవస్థాపకులు శివరామకృష్ణ, అమర లింగన్న, ఎంఈఓ ప్రవీణ్ బాబు కుంట రాజు, నేరెళ్ల నరేష్ తో పాటు వివిధ గ్రామాల బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు గుర్తింపు తేవాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. సోమవారం మండలంలోని ఉన్నత పాఠశాలలో కేవీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ స్టూడెంట్స్‌కు పరీక్ష మెటీరియల్ అయినటువంటి జామెంట్రీ బాక్స్, పరీక్ష ప్యాడ్, రెండు పెన్నులు అందజేశారు. పరీక్ష మెటీరియల్‌ను కేవీఆర్ ఫౌండేషన్ నంగునూరు మండల ఇన్చార్జి పప్పు రాజారెడ్డి, బ్లూ బాక్స్ వెంకట్ మిత్ర బృందంతో కలిసి పంపిణీ చేశారు. నంగునూరు మండలంలోని అన్ని జడ్పీహెచ్ఎస్ స్కూల్ లలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశామని ప్రతినిధులు తెలియజేశారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ వీడ్కోలు సమావేశానికి హాజరైన మాజీ వార్డ్ మెంబర్ కొడముంజ బాలరాజు పదోతరగతి విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న సందర్భంగా తన వంతు చేయూతగా విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను అందజేసి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రఘు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

దొమ్మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఎల్లవేళలా కృతజ్ఞతగా ఉంటామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసిత్ అన్నారు. సోమవారం పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో పది, తొమ్మిది, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు స్వామి, మండల ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, మైనారిటీ నాయకులు ఖాసిం, గ్రామ అధ్యక్షులు బి.స్వామి, ఇమ్రాన్, యాదగిరి, నర్సింలు, సాయిలు, రమేష్ ల సహకారంతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న నాయకులను అభినందించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలలో 91 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5 వేల నగదు పురస్కారం ప్రకటించిన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్, మధురకవి, యాదగిరి, కిషన్ రెడ్డి, సత్యనారాయణ, రాజు, రమేశ్ , కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

గొడుగుపల్లి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

-కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దౌల్తాబాద్

గొడుగుపల్లి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి వార్షికోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండించాలని ఆయన భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాచారం లక్ష్మీ నరసింహస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాచారం లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. 88 రోజులకు గాను స్వామీ వారి హుండీ ఆదాయం రూ. 15,42,922 రూపాయలు వచ్చింది. హుండీ లెక్కింపు కార్యక్రమంలో హైదరాబాద్‌కి చెందిన భ్రమరాంబిక సేవసమితి, శివకేశవ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, ఆలయ కార్యనిర్వాహక అధికారి విశ్వనాథ శర్మ, ఆలయ సిబ్బంది సుధాకర్, నరేంధర్, పాండు, ఆలయ అర్చకులు కృష్ణమాచారి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-రాయపోలు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మనోధైర్యాన్ని కల్పించడం జరిగిందని రాయపోల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. సోమవారం మండలం వడ్డేపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సత్తెమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, రాయపోల్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూ.6 వేల నగదు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సీఆర్పీ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, అయ్యగల్ల రవి, బండ్ల స్వామి, అంజయ్యల రవి, ఆంజనేయులు, అంకగళ్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త ఇంటిలో తేనేటి విందు స్వీకరించిన ఎంపీ

నవతెలంగాణ-గజ్వేల్



ఆదివారం రాత్రి గజ్వేల్ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు సందీప్ కుమార్ ఇంటికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు వచ్చి తేనేటి విందును స్వీకరించారు. కుటుంబ సభ్యులు ఆయనను ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం సందీప్ కుటుంబాన్ని ఎంపీ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు కప్పర రాంప్రసాదరావు, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, బీజేపీ నాయకులు నరేష్ తదితరులు ఉన్నారు.

బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

- వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్

నవతెలంగాణ-దౌల్తాబాద్

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వాసవి క్లబ్ కపుల్స్ దౌల్తాబాద్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం లింగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాసవి క్లబ్ కపుల్స్ దౌల్తాబాద్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో



భాగంగానే ఈ కార్యక్రమం చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహాయం అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ ఉపాధ్యక్షులు పబ్బ అశోక్, గంప రవి, కార్యదర్శి అయిత చంద్ర శేఖర్, సంయుక్త కార్యదర్శి శ్రీరామ్



చంద్రం, పిఆర్ఓ మాశెట్టి నరేష్, ఆర్యవైశ్య మహిళా విభాగం సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు పబ్బ మాధవి, జిల్లా బాధ్యులు శ్రీరామ్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న దంపతుల అంత్యక్రియలు పూర్తి

- శోక సముద్రమైన ఎల్లారెడ్డి పేట

నవతెలంగాణ-తొగుట

ఆర్థిక సమస్యలతో అర్ధాంతరంగా తనువులు చాలించిన దంపతుల అంత్యక్రియలు కుటుంబ సభ్యుల, బంధువుల, గ్రామస్తుల కన్నీటి పర్యంతం మధ్య ముగిసాయి. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డి పేటకు గ్రామానికి చెందిన కెమ్మసారం నాగరాజు, భాగ్యల అంత్యక్రియలు ఎల్లారెడ్డిపేటలో ముగిసాయి. ఆర్థిక సమస్యలు తాళలేక ఆదివారం భార్య, భర్తలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం



తెలిసిందే. భార్య భర్తల అకాల మరణంతో నలుగురు పిల్లలు మీనాక్షి (9), మహేష్ (7), లక్కీ (5), శ్రవణ్ (4)లు అనాధలు అయిన విషయం తెలియడంతో పెద్ద ఎత్తున అంత్యక్రియలకు హాజరయ్యారు. చిన్న కుమారుడు కేమ్మసారం శ్రవణ్ ఆధ్వర్యంలో అంత్య క్రియలు నిర్వహించారు. వారి అకాల మరణం తో చలించిన సొసైటీ చైర్మెన్ కే హరికృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామిలు పాడె మోసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారం తో వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తల్లి తండ్రులు కోల్పోయి అనాధలుగా మారిన చిన్నారులను ఆదుకోవాలని ప్రభుత్వం తో పాటు మనసున్న



మహారాజులను కోరుతున్నారు. భార్య భర్తల బలవన్మరణంతో ఎల్లారెడ్డి పేటలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి.

తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు సరికాదు

నవతెలంగాణ-గజ్వేల్

పొట్టి శ్రీరాములు పేరున్న తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చడం సీఎం రేవంత్ రెడ్డికి తగదని జిల్లా ఆర్యవైశ్య ఫెడరేషన్ నాయకులు నేతి చిన్న సంతోష్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలెంజ్‌గా తీసుకొని పొట్టి శ్రీరాములు పేరును మార్చడం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి గొప్ప సాంఘిక, సంస్కృతిక రచయిత్రి, గొప్ప ఉద్యమకారుడు ఆ విషయాన్ని ఎవరు కాదనడం లేదన్నారు. ఒకరిని గౌరవించాలంటే ఇంకొకరిని అగౌరపర్చడం సమంజసం కాదన్నారు. ఎన్నో అభ్యం తరాలను వినిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు నిర్ణయం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో అని ప్రశ్నించారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చి నందుకు వచ్చే ఎన్నికల్లో ఆర్యవైశ్యుల నుంచి నష్టం జరుగుతుం దని భావించి న సీఎం రేవంత్ రెడ్డి మాజీ ముఖ్య మంత్రి రోశయ్య పేరును నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు పెడతామని అనడం ఆర్యవైశ్యులను చిన్నచూపు



చూచినట్టేనని అన్నారు.

ఎంజేబీ మహిళ గురుకులంలో ఆరోగ్య దినోత్సవం

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మహాత్మ జ్యోతి బాపూలే మహిళ డిగ్రీ కళాశాలలో ఆరోగ్య దినోత్సవం నివహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మందుల ప్రదర్శనను నిర్వహించారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స కోసం బీపీ ఆపరేటర్, థర్మామీటర్, హైట్ స్కెల్, పోషక ఆహారం, సమకూర్చారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే హంస హెూమియోపతి ఆరోగ్య కేంద్రములో, గజ్వేల్ ప్రభుత్వం ఆసుపత్రిలో, ఆర్వీయం ఆసుపత్రిలో విద్యార్థులకు మెరుగైన చికిత్సను అందేలా చూస్తున్నామని, గత 10 సంవత్సరాల్లో ఏ ఒక్కరు తీవ్ర అస్వస్థతకు గురికాలేదని కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఉమారాణి, సౌజన్య, విద్యార్థులు, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.



నామినేటెడ్ పదవులు దక్కేది ఎవరికో.!

నవతెలంగాణ-గజ్వేల్

నామినేటెడ్ పదవుల భర్తీకి సుముహూర్తం దగ్గర పడుతుంది. గజ్వేల్ నియోజకవర్గంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి పాలకవర్గం ఒకటి మాత్రమే భర్తీ చేశారు. మిగతా నామినేటెడ్ పదవులు కొండపోచమ్మ, నాచగిరి దేవస్థానం ట్రస్టులతో పాటు వంటిమామిడి మార్కెట్ కమిటీ, ములుగు, గజ్వేల్ ఆత్మ కమిటీలు భర్తీ చేయల్సి ఉంది. ఈ విషయంలో పార్టీ అధిష్టానం తీసుకునే ముందు క్షేత్రస్థాయిలో కార్యకర్తల అభిప్రాయంతో పాటు డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ద్వారా నాయకులు, కార్యకర్తల పేర్లను ప్రతిపాదన చేసి ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ ద్వారా జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకుపోతున్నట్లు పార్టీ వర్గాల చెపుతున్నాయి. నామినేటెడ్ పదవులు ఎవరికి వర్తిస్తాయో తెలియడం లేదు. పార్టీ కోసం 10 సంవత్సరాలు కష్టపడి వారిని గుర్తిస్తామని ఇప్పటికే రాష్ట్ర పరిశీలకు రాలు మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం కష్టించేవారిని గుర్తించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పీసీసీ చీఫ్‌కు సూచించారు. గజ్వేల్ నియోజకవర్గం లో 9 మండలాల చెందిన నాయకులు కార్యకర్తలు నామినేటెడ్ పదవుల భర్తీ కోసం ఎదురుచూస్తున్నారు.

